# రోడ్డు ప్రమాద ఘటన చాలా బాధాకరం



- మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- చేవెళ్ల ఘటనపై సంతాపం తెలిపిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

వివరాలు 4లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
మంగళవారం 4, నవంబర్ 2025
www.prajajyothinews.com



# చేవెళ్లలో... ఘోరరోడ్డు ప్రమాదం

వివరాలు 9లో..

- ఆర్టీసీ బస్సును ఢీకొన్న టిప్పర్ లారీ
- ప్రమాద ఘటనలో స్పాట్లో చనిపోయిన 18 మంది
- బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రులు దామోదర రాజనర్సింహ, దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు
- మృతుల కుటుంబాలకు 5 లక్షలు ఎక్స్గ్రేషియా, క్షతగాత్రులకు 2 లక్షలు ప్రకటన
- కేంద్రప్రభుత్వం మృతులకు 2 లక్షలు క్షతగ్రాతులకు 50 వేలు ప్రకటన
- ఘటన పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన దేశప్రధాని, రాష్ట్రపతి, సీఎం

చేవెళ్ల నవంబర్ 03(ప్రజా జ్యోతి):చేవెళ్ల మండల పరిధిలో మీర్జాగూడ గేటు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. తాండూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు (టిఎస్ 34 టిఏ 6354) 70 మంది ప్రయాణికులతో హైదరాబాదుకు వెళుతుండగా మిర్జాగూడ గేటు సమీపంలో 60 టన్నుల లోడ్ కంకరతో టిప్పర్ లారీ (టీజీ06టి 3879) చిట్టెంపల్లి వైపు వెళుతుండగా అత్యధిక వేగంతో టిప్పర్ బస్సును ఢీకొంది. ప్రమాద ఘటనలో 18 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరికొంత మంది గాయాల పాలయ్యారు. ప్రమాదానికి కారణం టిప్పర్ డ్రైవర్ అతివేగమే కారణమని స్థానికులు తెలిపారు. బస్సును టిప్పర్ లారీ ఢీకొనగా టిప్పర్ లో ఉన్న కంకర మొత్తం బస్సులో పడి చాలామంది ప్రయాణికులు అందులో కూరుకు పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. స్థానికుల సహకారంతో కంకరలో కురుకుపోయిన మృతదేహాలను వెలికి తీశారు. క్షతగాత్రులను వివిధ ఆసుపత్రులకు తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో 14 మందిని చేవెళ్లలోని మహేందర్రెడ్డి ఆసుపత్రికి పదిమందిని వికారాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.

### మృతదేహాలను సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చిన మంత్రులు

చేవెళ్ల బస్సు ప్రమాద ఘటనలో చనిపోయిన మృతదేహాలను క్షతగాత్రులను తెలంగాణ రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, దుద్దిల్ల శ్రీధర్ బాబు, సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం తరఫున చనిపోయిన కుటుంబాలకు 5 లక్షలు,క్షతగాత్రులను మెరుగైన వైద్యం కొరకు రెండు



## ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ సవాల్ కి

# మాధవరం కృష్ణారావు ప్రతి సవాల్



కేంద్ర సంస్థలైన రాష్ట్ర సంస్థలైన సిట్టింగ్ జడ్జి తో అయినా విచారణకు సిద్ధం

పేదల ఇల్లు కూలిస్తే హైడ్రా కరెక్ట్...

మీ భూములను కులుస్తే హైడ్రా తప్పా..?

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

4లో..

## అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి, మంత్రులు అంతా

# నవీన్ యాదవ్ కు అండగా ఉంటాం

- ఇచ్చిన ప్రతి హామీ అమలుపరిచే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే.... మంత్రి జూపల్లి కృష్ణారావు
- అన్ని వర్గాల అభివృద్దే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

3లో..



# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలి

### - టిపిసిసి ప్రధాన కార్యదర్శి బండి రమేష్

**కూకట్ పల్లి, నవంబర్ 03 (ప్రజా జ్యోతి) :** జూబ్లీహిల్స్ ఓ పెన్ ఇక అవినీతికి అభివృద్ధికి మధ్య జరుగుతున్న పోరాటమని గత బిఆర్ఎస్ పాలకులు ఎవరికివారు తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుతిన్నారని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా ఆయన స్థానిక నాయకులతో కలిసి సోమవారం మధురా నగర్ డివిజన్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో అభివృద్ధి వేగంగా జరుగుతుందని దీన్ని కొనసాగించాలంటే జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి తప్పనిసరిగా గెలవాలని సూచించారు. పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ బాగా చదువుకున్న, సేవా భావం ఉన్న వ్యక్తి అని అలాంటి వ్యక్తిని గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. విస్తృతంగా కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్లోళ్ల నాగిరెడ్డి, తూము వేణు, కృష్ణ రాజ్ పుత్, మేకల రమేష్, కుక్కల రమేష్, సతీష్ గౌడ్, ప్రవీణ్ కుమార్,



మోయునుద్దిన్, మల్లేష్ గౌడ్, హనుమంతరావు, జమీర్, జమీల సురేఖ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**కూకట్ పల్లి, నవంబర్ 03 (ప్రజా జ్యోతి) :** కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం బాలనగర్ ఇండస్ట్రీ ఏరియాలో "వెంకట రమన లామినేషన్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీ లో సోనీ కుమారి అనే కార్మికురాలు గత పదిహేను రోజుల నుంచి కంపెనీ లో పనిచేసేవారు. రోజులాగే కంపెనీ లో పనిచేస్తుండగా అకస్మాత్తుగా సోనీ కుమారి కార్మికురాలు మీద మిషన్ పడి మరణించింది. సోనీ కుమారి మరణించడం పట్ల భర్త రాజ్ కుమార్ వాళ్ల కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. కంపెనీ యజమాన్యం భర్త రాజ్ కుమార్ పట్ల నిర్లక్ష్యం చేస్తూ కుటుంబానికి అండగా నిలవాల్సిన యజమాన్యం పట్టించుకోకపోవడంతో సోనీ కుమారి కుటుంబ సభ్యులకు ఏం చేయాలో అర్థం కాక మనకు ఎవరైతే న్యాయం చేస్తారని తోటి కార్మికుల ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన "వెంకటరమణ లక్ష్మీ నేషన్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీ వద్దకు బయలుదేరి యజమాన్యంతో పలు మార్లు చర్చించి, సోనీకుమారి కార్మికురాలి కుటుంబ సభ్యులకు నష్టపరిహారం రూ. 5,00000/- (ఐదు లక్షల) రూపాయలు, అలాగే అంతిమక్రియలకి 75 వేల రూపాయలు మొత్తం కలిపి భర్త రాజ్ కుమార్ కి (5లక్షల 75 వేల) రూపాయలు ఇప్పించాడు. చనిపోయిన కార్మికురాలు భర్త మాట్లాడుతూ మా కుటుంబ సభ్యులకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో మాగంటి సునీత గోపీనాథ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి

### - బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

**బాలానగర్, నవంబర్ 03 (ప్రజా జ్యోతి) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ను భారీ మెజారిటీతో గెలిపించాలని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి సోమవారం ఎర్రగడ్డ డివిజన్ స్థానిక నాయకులతో కలిసి బూత్ నంబర్ 392 లో సిద్ధిపేట నుండి పరిశీలకులుగా వచ్చిన మున్సిపల్ చైర్మన్ రాజ నర్సు, వారి బృందంతో కలిసి బస్తీలో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి మాగంటి సునీతా గోపినాథ్ కి భారీ మెజారిటీ లో గెలిపియాలని ప్రచారం చేశారు. అనంతరం కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాయని గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో



ప్రజలకు ఎలాంటి లాభాలు లభించలేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు స్పందిస్తూ, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నాయకత్వంలోనే అభివృద్ధి కొనసాగిందని, తద్వారా వచ్చే ఉపఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి మళ్లీ ఓటు వేయాలని తాము సంకల్పించామని తెలిపారు.

# నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పని చేసే కార్మికుల పీఫ్ వివరాలు తెలపాలి

### -ఏఐటీయూసీ మున్సిపల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఏసు రత్నం



**కుత్బుల్లాపూర్ నవంబర్ 3(ప్రజా జ్యోతి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికుల మరియు ఉద్యోగాల పిఎఫ్ లో జమాయినా వాటి వివరాలు తెలపాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ శ్యామ్ సుందర్ కు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మున్సిపల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఏసు రత్నం మాట్లాడుతూ గ్రామపంచాయితీగా ఉన్నపుడు పిఎఫ్ పాసుబుక్లు ఇచ్చే వారు అందులో అని వివరాలు ఉండేవి. ఇప్పుడు ఆన్లైన్ అయినా తరువాత కార్మికులకు పిఎఫ్ సంబందించిన ఎలాంటి వివరాలు అందుబాటులో లేవు. అని గుర్తు చేశారు. అందుకే ప్రతి మూడు నెలలకి పిఎఫ్ వివరాలు నోటిస్ బోర్డు పై పెట్టాలని తద్వారా కార్మికులకు పిఎఫ్ వివరాలు అందుబాటులో ఉంటాయి అని వారు సూచించారు. ఈ కార్యక్రమం ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్, యాదయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా "దేవకి కన్సల్టెన్సీ " అబ్రోడ్ జాబ్స్ ఎడ్యుకేషన్ పనిచేయాలి: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ నవంబర్ 3(ప్రజా జ్యోతి)** 132 –జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలోని గార్డెన్ బస్తీలో ఉప్పల హరి వేణు గోపాల్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "దేవకీ కన్సల్టెన్సీ అబ్రోడ్ జాబ్స్ %ఠ% ఎడ్యుకేషన్" మరియు "దేవకీ ఇన్ఫ్రా సర్వీస్" మరియు "దేవకీ పార్లర్" కార్యాలయాలను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా "దేవకి కన్సల్టెన్సీ " అబ్రోడ్ జాబ్స్ %ఠ% ఎడ్యుకేషన్ పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, గార్డెన్ బస్తీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నీరుడు రాజేష్, సలహాదారులు జి. సత్యనారాయణ, కాలనీ వాసులు నర్సింగ్ రావు, ఉమామహేశ్వర్, ఎం. శ్రీనివాస్, సిహెచ్. సురేష్, సందీప్, భరత్, సాయి, మహేశ్వర్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు నల్ల ప్రసాద్, కుంట వేణు, నల్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మర్కట శివలింగ ప్రతిస్థాపన మహోత్సవము మరియు అయ్యప్ప పూజా కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ నవంబర్ 3(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేట్ బొడ్డురాయి వద్ద శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ మర్కట శివలింగ ప్రతిస్థాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ .. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివ లింగ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం బౌరంపేట్ లోని కీర్తి హోమ్స్ లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పోలీస్ గోవింద్ రెడ్డి ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమాలాలో తాజా మాజీ కౌన్సిలర్లు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులు రోడ్లమీదకి రావటంతో అంతరాయం

## - చోద్యం చూస్తున్న జిహెచ్ఎంసి అధికారులు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** రైతు బజార్ చిరు వ్యాపారులు రోడ్ల ముందుకు రావడంతో అనేక ట్రాఫిక్ సమస్య యాక్సిడెంట్ ప్రమాదాలు జరుగుతున్నవని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రైతు బజార్ వచ్చే పోయే వాళ్లకి చాలా ఇబ్బందికరంగా మార ుతున్న కారణంగా పలు మార్లు వాళ్ళకి చెప్పడం కూడా జరిగింది తదుపరి జిహెచ్ఎంసి బృందం మరియు ఏ ఎమ్ హెచ్ ఓ నాగేశ్వర్ అలాగే ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గట్టు మల్లయ్య బృందం రావడంతో అంతా సెట్ బ్యాక్ చేయించడం జరిగిందని ఎంవైజి సేవాసమితి నాయకులు సాయికిరణ్ గౌడ్ తెలియజేశారుగత టిఆర్ఎస్ పాలకులు ఎవరికి వారు రాష్ట్రాన్ని దోచుకున్నారు

# అభివృద్ధి పనులకు శ్రీకారం

## - కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** వనస్థలిపురం డివిజన్ అభివృద్ధి కార్యక్రమములో భాగంగా మల్లికార్జున్ నగర్ కాలనీ లో సీసీ రోడ్ శంకుస్థాపనకు ముఖ్యఅతిథిగా వ-నస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించినారు ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏనుగు నర్సిరెడ్డి, ఉపాధ్యక్షులు పి వెంకట్ రెడ్డి, ఎండి యూనిస్ ,ట్రెజరర్ ఎండి షరీఫ్ ,గౌరవ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, ఎండి మహమ్మద్ ,భగవంత రెడ్డి, టి రవీందర్, యుగంధర్ రెడ్డి, ఎండి సిరాజ్ కనకాచారి ,హర్షద్ ఖాన్ ,జియ ,ముస్తఫా, మధుసూదన్ రెడ్డి, విట్టలయ్య కాలని ఇతర పెద్దలు మరియు డివిజన్లోని పలు కాలనీ అధ్యక్షులు హరిందర్ రెడ్డి , వెంకటేశ్వర్లు, ఎండి యూసఫ్ ,అజయ్ యాదవ్ ,ముకుంద రాజు, ప్రభాకర్ రెడ్డి, ఈశ్వర్ గారు, యాదగిరి చారి ,నరేందర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# మున్సిపల్ పరిధిలో చెత్త సేకరణ మున్సిపాలిటీ బాధ్యత

## శంషాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షుడు దేవేందర్

## శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమన్ రావుకు వినతిపత్రం అందించిన బిజెపి నాయకులు



**రాజేంద్రనగర్, నవంబర్ 03 (ప్రజా జ్యోతి)** మున్సిపల్ పరిధిలో చెత్త సేకరణ మున్సిపాలిటీ బాధ్యత అని శంషాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షుడు దేవేందర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కాలనీలలో ఇంటి నుంచి చెత్త సేకరిస్తూ ప్రతి ఇంటి వద్ద నెలకు 200 చొప్పున అక్రమ వసూలు చేస్తున్నారని నిరసిస్తూ దాన్ని నిలిపివేయాలని కోరుతూ సోమవారం శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమన్ రావుకు వినతి పత్రం అందించిన శంషాబాద్ మున్సిపల్ బిజెపి నాయకులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ఇండ్లలోని చెత్తనంతా ఉచితంగా సేకరించే బాధ్యత శంషాబాద్ మున్సిపాలిటీది అన్నారు. చెత్త సేకరణకు ప్రజలు డబ్బులు ఎవ్వరు కూడా ఇవ్వకూడదని అన్నారు. ఉచితంగా సేకరించాల్సిన బాధ్యత మున్సిపాలిటీదే, పన్ను చెల్లిస్తుంది సౌకర్యాల కోసం తప్ప కేవలం ఉద్యోగుల జీతాల కోసం కాదని ప్రజలు ప్రశ్నించుకుంటే మరిన్ని పన్నులు వెయ్యడానికి అధికారులు ఎప్పటికీ రెడీగా ఉంటారు. ఇప్పటికైనా ప్రజలు మేలుకొని చెత్త సేకరణకు డబ్బులు ఇవ్వకూడదని శంషాబాద్ మున్సిపల్ బీజేపీ శాఖ ప్రజలకు విజ్ఞప్తి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిజెపి కార్యదర్శి భాస్కర్ రెడ్డి, కిసాన్ మోర్చా మాదిరెడ్డి మహిపాల్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షుడు వంశి, ఉపాధ్యక్షుడు డిఎల్ స్వామి, జిల్లా నాయకుడు రాహుల్,కిసాన్ మోర్చా నాయకులు అమరేందర్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి, మంత్రులు అంతా నవీన్ యాదవ్ కు అండగా ఉంటాం

- ఇచ్చిన ప్రతి హామీ అమలుపరిచే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే.... మంత్రి జూపల్లి కృష్ణారావు
- అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, నవంబర్ 03 (ప్రజా జ్యోతి) :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించాలని కోరుతూ ఎర్రగడ్డ కళ్యాణ్ నగర్ లో అపార్ట్మెంట్ లలో తెలంగాణ ప్రోహిబిషన్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర డెయిరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్త అమిత్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ నవంబర్ 11 తేదీన జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని, విద్యావంతుడు, యువకుడు, స్థానికుడు ఉత్సాహంగా పని చేసే వ్యక్తి ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించండి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంజర్ల సదా శివాయదవ్, కళ్యాణ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహారావు, బివిఆర్ చౌదరి, రత్నకుమారి, రాజేశ్వరీ, లక్ష్మీ, అనూష,రాజ్ కుమార్ గౌడ్, జై సూర్య, నరసింహా యాదవ్, మస్తాన్ రెడ్డి, రాము గౌడ్, అరుణ్ గౌడ్, ఎం.రాము, శేఖర్ గజానంద్, కనకయ్య, శివ జెల్ల, మహేష్ ముదిరాజ్, రమాదేవి, గుండ జ్యోతి, భారతమ్మ, లావణ్య, అనిత, కృష్ణవేణి, అహ్మద్, పల్లపు వేణు, చందు, యాదగిరి, సతీష్ రెడ్డి, రవి ముదిరాజ్, బూత్ కన్వీనర్లు, కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, మైనారిటీ నేతలు, యువజన కాంగ్రెస్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఆల్కోబెవ్ కంపెనీలు

## -పెండింగ్ బిల్లులు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి పరిశ్రమ సంఘాల విజ్ఞప్తి

**హైదరాబాద్, నవంబర్ 03 (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వం పెండింగ్ బకాయిలు చెల్లించకపోతే పండుగ సీజన్‌లో మద్య పానీయాల కొరత తప్పదని మద్యం పరిశ్రమ సంఘాలు హెచ్చరించాయి. ఆల్కహాలిక్ పానీయాల పరిశ్రమకు చెందిన ప్రముఖ పరిశ్రమ సంఘాలు, ఇంటర్నేషనల్ స్పిరిట్స్ అండ్ వైన్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(ఐఎస్ డబ్ల్యూఎఐ), బ్రూవర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(బిఎఐ), కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఆల్కహాలిక్ బేవరేజ్ కంపెనీస్(సిఐఎబి) తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర యాజమాన్యంలోని హెూల్‌సేలింగ్ కార్పొరేషన్‌కు మద్యం, బీరు సరఫరా చేయడం ద్వారా చెల్లింపుల పరిస్థితి మరింత దిగజారుతున్నందున తెలంగాణలోని ఆల్కోబెవ్ రంగం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోందని ఆయా సంస్థల ప్రతినిధులు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఈ అక్టోబర్ పండుగ డిమాండ్ కారణంగా ఆల్కహాల్ పానీయాల అమ్మకాలు, ఆదాయ వసూళ్లు పెరిగినప్పటికీ గత 4 నెలల్లో విడుదల చేసిన దానితో పోలిస్తే ఈ అక్టోబర్ నెలలో సరఫరాదారులకు చెల్లింపు దాదాపు 50 శాతం తగ్గిందని తెలిపారు. సమస్యలపై డిప్యూటీ సీఎం, ఎక్సైజ్ మంత్రితో సహా సీనియర్ ప్రభుత్వ అధికారులను పదేపదే కలిసినప్పటికీ పాత బకాయిల చెల్లింపులపై ఎలాంటి పురోగతి లేదని తెలిపారు. నవంబర్ 10 నాటికి రాష్ట్రం దరఖాస్తు డబ్బు నుండి అందుకున్న రూ. 3 వేల కోట్లకు పైగా పాత బకాయిలను చెల్లిస్తేనే ఈ సంక్షోభాన్ని నివారించవచ్చని పేర్కొన్నారు. లేనిపక్షంలో ఈ డిసెంబర్ లో పరిశ్రమ డిమాండ్ ప్రకారం సరఫరా చేయలేకపోగా ఉపాధి కోల్పోవడం, అనుబంధ యూనిట్ల మూసివేత, రవాణా, లాజిస్టిక్స్ సేవలు వంటి ఆల్కోబెవ్ రంగ వ్యవస్థతో పాటు రాష్ట్రంలో భవిష్యత్ పెట్టుబడులపై ప్రభావం చూపే ప్రమాదం ఉందన్నారు.

# వివిధ కాలనీల సందర్శన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** బి. యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఆంధ్ర కేసరి నగర్ కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు బి. ఎన్. రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి జిహెచ్ఎంసి మరియు జలమండలి అధికారులతో కలిసి కాలనీలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ త్వరలోనే కాలనీలోని రోడ్లు, పార్క్ అభివృద్ధి, కమ్యూనిటీ హాల్ నిర్మాణం మరియు నూతన భూగర్భ డ్రైనేజ్ సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపడుతామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఈఈ రమేష్ బాబు, జిహెచ్ఎంసి ఏసిపి విజయలక్ష్మి జలమండలి డిజిఎం రాజగోపాల్, ఇంజనీరింగ్ విభాగం డి ఈ దామోదర్ రావు, జలమండలి మేనేజర్ భవ్య, జిహెచ్ఎంసి టి పి ఎస్ సోమేశ్, శానిటేషన్ ఎస్ ఎస్ అజీమ్ ఉద్దీన్జ,వాన్ యాదయ్య ఎస్ ఎఫ్ ఏ ప్రకాష్ రెడ్డి మరియు కాలనీ అధ్యక్షులు రవిశంకర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు సత్యమూర్తి,జాయింట్ సెక్రటరీ నీలకంఠేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు అశోక్, స్వతంత్రరావు, సుశీలా దేవి, మరియు కాలనీ పెద్దలు రంగారావు, సుబ్రహ్మణ్యం రెడ్డి, పెంటారెడ్డి, వెంకటేష్ యాదవ్, అరుణ్, ఎంకే దాస్, ప్రేమ్ కుమార్ మరియు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ సవాల్ కి మాధవరం కృష్ణారావు ప్రతి సవాల్

## కేంద్ర సంస్థలైన రాష్ట్ర సంస్థలైన సిట్టింగ్ జడ్జి తో అయినా విచారణకు సిద్ధం
## పేదల ఇల్లు కూలిస్తే హైడ్రా కరెక్ట్... మీ భూములను కులుస్తే హైడ్రా తప్పా?
## కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, నవంబర్ 03 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సవాల్ కుకూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రతిసావాళ్లు విసిరారు. సోమవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర సంస్థలైన రాష్ట్ర సంస్థలైన సిట్టింగ్ జడ్జి తో అయినా విచారణకు సిద్ధంఅని అన్నారు. అరికెపూడి గాంధీ కాదు అబద్ధాల గాంధీ అని, అబద్ధాలతో పబ్బం గడుపుతున్న గాంధీనిజాలు నిగ్గు తీర్చడానికి నేను సిద్ధమని అన్నారు. నా ప్రతి పైసా ప్రాపర్టీ పై ఎలాంటి విచారణకైనా సిద్ధమని, మీరు చెప్పిన నా ఇల్లు, కాలేజీ విచారణ జరిపించుకోవచ్చునని అన్నారు. ఒక ఎమ్మెల్యే వియ్యంకుడు పై మీడియాలో వచ్చిన కథనాలు. ఆ ఎమ్మెల్యే ఎవరు అతని పై విచారణ జరిపిద్దామని అన్నారు. నేను పార్కుకోసం, నీరు పేద ప్రజలకు పట్టాలు ఇప్పించామని తెలిపారు. వాసవి కి సంబంధించిన ల్యాండ్ ప్రభుత్వ ఎర్రస్ (వేలం) పెట్టీ ప్రజా ఉపయోగ నిమిత్తం ఇప్పించామని అన్నారు. నీ ప్రభుత్వం ఉంది నేను ప్రతిపక్షం, ముఖ్యమంత్రికి మాపై పూర్తి విచారణ జరిపించాలని అప్పీలు చేసుకుంటున్నాను అని అన్నారు. రాజకీయంలో పిల్లల గురించి మాట్లాడితే బాగుండదని, నా కొడుకు గురించి నీవు మాట్లాడవు కానీ నేను నీ కొడుకు గురించి పిల్లల గురించి మాట్లాడను అని అన్నారు. నీకు చిత్త శుద్ధి ఉంటే విచారణ జరిపించుకోవచ్చునని అన్నారు. మీ పాత్ర లేకుండా సర్వే నంబర్ 57 ప్రైవేట్ అవుతుందా..? మీ నియోజకవర్గం లో నందమూరి తారక రామారావు జయంతి కి పర్మిషన్ ఇవ్వలేదు, నేను దగ్గరుండి నా నియోజకవర్గం లో అనుమతి ఇప్పించానని, ఎన్టీఆర్ చిన్న అబ్బాయి నీ అడగండి.. అలాంటి ఎమ్మెల్యే ను నేను అని అన్నారు. సీలింగ్ ల్యాండ్, మఠం ల్యాండ్, కెపిహెచ్బి ల్యాండ్ ల పై విచారణకు సిద్ధం అని, నేను భయపడే బిడ్డని కాదు, గాంధీ ఎస్టేట్ ఎవరిది విచారణ జరిపిద్దామన్నారు. అభివృద్ధి కోసం వేళ్ళను అంటవు వెళ్ళి చేసింది ఏం ఉంది.. డబుల్ బెడ్ రూం ఇప్పించావా ? రెండేళ్ల నుండి నువ్వు ప్రజలకు చేసింది ఏమిటని ప్రశ్నించారు.

**హైడ్రా కమిషనర్ చెప్పింది తప్పా..?**

హై కోర్టులో నీకు వ్యతిరేకంగా హైడ్రా ఎందుకు పోరాడుతుందని అన్నారు. పేదలది కూల్చితే హైడ్రా కరెక్టు నీ భూములను కూల్చితే హైడ్రా తప్పు అవుతుందా..? ఆది నిరూపించుకోవాల్సిన బాధ్యత మీకు ఉందిని తెలిపారు. ఒక ఎమ్మెల్యే అయి ఉండి ఫ్రీ లంచ్ పేరిట అనుమతి లేని ప్లాట్లను అమ్మింది ఎవరు, దొంగ ఎవరు, బిఆర్ఎస్ పార్టీ మోస పోయిందని, ఇలాంటి వాళ్ళతో కాంగ్రెస్ పార్టీ జాగ్రత్తగా ఉండాలని హిత బోధ చేశారు.

# పిజెటిఎయు వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీల మధ్య కీలక ఒప్పందం

**- దేశంలోనే తొలిసారిగా వ్యవసాయ విద్యలో సంయుక్త బిఎస్సీ(అగ్రికల్చర్) కోర్సు**
**- సిడ్నీ పర్యటనలో పిజెటిఎయు అధికారుల బృందం**



**రాజేంద్రనగర్, నవంబర్ 03 (ప్రజా జ్యోతి)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య నేతృత్వంలో విశ్వవిద్యాలయం డీన్స్ బృందం సిడ్నీలోని వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయాన్ని సోమవారం సందర్శించింది. వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రెసిడెంట్ జార్జ్ విలియం ఎఓ, ఇతర అధికారులతో పిజెటిఎయు బృందం అనేక అంశాలపై విస్తృత చర్చలు జరిపింది. బిఎస్సి(అగ్రికల్చర్) కోర్సుని సంయుక్తంగా అందించేందుకు వీలు కల్పించే కీలక ఒప్పందంపై రెండు విశ్వవిద్యాలయాల ఉపకులపతులు సంతకాలు చేశారు. దేశంలోనే తొలిసారిగా అందించే ఈ నాలుగేళ్ల సంయుక్త కోర్సులో విద్యార్థులు మూడేళ్లు రాజేంద్రనగర్ లోని కళాశాలలోనూ, మరో ఏడాది వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీ లోనూ విద్యను అభ్యసించే అవకాశం ఈ ఒప్పందం ద్వారా కలుగుతుంది. సుమారు 40 మంది తెలంగాణ విద్యార్థులు ఏడాది పాటు వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీలో చదువుకునే అవకాశాన్ని ఈ ఒప్పందం కల్పించనుందని పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్య తెలిపారు. అదే విధంగా ఆసక్తి కలిగిన విద్యార్థులు మరో ఏడాది చదివి ఎంఎస్సి డిగ్రీ పొందే అవకాశం ఉందని జానయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పిజెటిఎయు లో చేపట్టిన వివిధ సంస్కరణల్లో భాగంగా ఈ ఒప్పందం ద్వారా విద్య, పరిశోధన విభాగాల్ని ప్రముఖ అంతర్జాతీయ సంస్థలతో అనుసంధానించి సంయుక్త పరిశోధనలు చేపట్టే అవకాశం కలుగుతుందని జానయ్య వివరించారు. ఈ సంయుక్త డిగ్రీ కోర్సులో ఇప్పటికే 25 మంది విద్యార్థులు చేరారని త్వరలో మరో 10 మంది చేరడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ విధానంలో ఈ కోర్సుని నిర్వహించనున్నట్లు జానయ్య తెలిపారు. అదేవిధంగా పిజెటిఎయు అధికారుల బృందం వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీ లోని వివిధ అధునాతన ప్రయోగశాలల్ని, పరిశోధనా విభాగాల్ని సందర్శించింది. వ్యవసాయ రంగంలో అగ్రి రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పరిశోధనలకు సంబంధించి కూడా రెండు విశ్వవిద్యాలయాల మధ్య అవగాహన కుదిరిందని అల్దాస్ జానయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రెసిడెంట్ జార్జ్ విలియం ఎఓ, ప్రొఫెసర్ ఇయాన్ అండర్సన్ ( రీసెర్చ్ అండ్ ఎంటర్ ప్రైజ్), ( ఎడ్యుకేషనల్ పార్టనర్ షిప్స్ అండ్ క్వాలిటీ) డాక్టర్ నికోలెన్ ముర్డోఖ్, పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ ఝాన్సీ రాణి, పరిశోధన సంచాలకులు డాక్టర్ మరాఠి బలరాం, విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ టెక్నాలజీ డీన్ డాక్టర్ రమణరావు, డీన్ ఆఫ్ పీజీ స్టడీస్ డాక్టర్ ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద ఘటన చాలా బాధాకరం

**- మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది**
**- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**
**- చేవెళ్ల ఘటనపై సంతాపం తెలిపిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్, నవంబర్ 03 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ దగ్గర ఆర్టీసీ బస్సు టిప్పర్ ఢీకొన్న ఘోర ప్రమాదంలో 20 మందికి పైగా దుర్మరణం పాలైన ఘటనపై రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబాలకు సంతాపాన్ని ప్రకటించారు. మరణించిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడంతో పాటు గాయపడిన ప్రయాణికులకు మెరుగైన వైద్య సదుపాయం కల్పిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సంఘటన జరగడం బాధాకరమని అనేకమంది పేదలు బస్సుల్లో ప్రయాణిస్తారని టిప్పర్ ఢీకొనడం ద్వారా బస్సులో ప్రయాణిస్తున్న నిరుపేదలు చనిపోయారని వారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ భరోసా ఇచ్చారు..



# పాప్ కల్చర్ అభిమానం, క్రీడల ఉత్సవం

**-ఘనంగా హైదరాబాద్ కామిక్ కాన్, డ్రీమ్‌హాక్ ఇండియా ముగింపు**




**హైదరాబాద్, నవంబర్ 03 (ప్రజా జ్యోతి) :** క్రంచీరోల్ సహకారంతో జరిగిన మారుతి సుజుకి అరేనా హైదరాబాద్ కామిక్ కాన్, డ్రీమ్‌హాక్ ఇండియాతో కలిసి చేసిన మూడు రోజుల ప్రదర్శంగా ఘనంగా ముగిసిందని కామిక్ కాన్ ఇండియా సీఈఓ షెఫాలీ జాన్సన్, నోడ్విన్ గేమింగ్ సహ వ్యవస్థాపకుడు, ఎండీ అక్షత్ రాతీ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ అక్టోబర్ 31వ తేదీ నుంచి నవంబర్ 2వ తేదీ వరకు హైటెక్స్‌లో ఈ ప్రదర్శన ఇది జరిగింది. ఈ కార్యక్రమం బొమ్మల కథల(కామిక్స్), జపనీస్ యానిమేషన్(అనిమే), వీడియో క్రీడల(గేమింగ్), ప్రత్యేక వేషధారణ(కాస్‌ప్లే) సహా వీటికి సంబంధించిన ప్రపంచ అభిమానులందరినీ ఒకచోట చేర్చిందన్నారు. ఈ సమావేశానికి 400 మందికి పైగా వేషధారులు సహా 40 వేల మందికి పైగా అభిమానులు హాజరయ్యారని తెలిపారు. నోడ్‌విన్ గేమింగ్ ఆధ్వర్యంలో కామిక్ కాన్ ఇండియా నిర్వహించిన ఈ ఈవెంట్‌కు అంతర్జాతీయ అతిథులుగా, నెట్‌ఫ్లిక్స్ యొక్క లూసిఫర్ ను రూపొందించడంలో ప్రసిద్ధి చెందిన రచయిత, కార్యనిర్వాహక నిర్మాత మైక్ కోస్టా, అలాగే టీనేజ్ మ్యూటెంట్ నింజా టర్టిల్స్, ఘోస్ట్ రైడర్, ఏలియన్ వంటి ప్రాచీన బొమ్మల కథలకు ఆకట్టుకునే ముఖచిత్రాలు వేయడంలో పేరుగాంచిన చిత్రకారుడు జె.గోన్జో విచ్చేశారని తెలిపారు. వీరితో పాటు భారత నలు మూలల నుండి 17 మంది బొమ్మల కథల చిత్రకారులు, సృష్టికర్తలు, 9 మంది ప్రదర్శనకారులు, 80 మందికి పైగా ప్రదర్శనదారులు తమ అనుభవాలను అందించారని తెలిపారు. అద్భుతమైన మారుతి సుజుకి అరేనా ప్రదర్శనతో పాటు, ఒక ఆట ద్వారా సందర్శకులను ఉత్సాహ పరిచిందని తెలిపారు. ఆండ్రాయిడ్ ల్యాండ్ వద్ద పాన్‌ఫెస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. ఇండియన్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ కాస్‌ప్లే-26 కోసం నిర్వహించిన హైదరాబాద్ అర్హత పోటీల్లో ప్రచేత బెనర్జీ నగర స్థాయి పోటీలో విజయం సాధించి రూ. 50 వేల నగదు బహుమతిని గెలుచుకున్నట్లు తెలిపారు. ఆమె ఫైనల్స్‌లో హైదరాబాద్ కు ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు. డ్రీమ్‌హాక్ ఇండియా తన ఆరో వార్షికోత్సవాన్ని జరుపుకుందని తెలిపారు. కేఓ ఫైట్ నైట్లో, టెక్కెన్ 8 క్రీడలో కేఎంఆర్ యోషికిల్లా విజయం సాధించి, రూ. లక్ష గెలుచుకున్నారని తెలిపారు. అలాగే సూపర్ స్మాష్ బ్రదర్స్ క్రీడలో జేఎల్‌క్యూ హాల్‌మార్క్ విజేతగా నిలిచి, రూ. 40 వేలు సొంతం చేసుకున్నట్లు వారు వెల్లడించారు.

# మాజీమంత్రి హరీష్‌రావుకు ఉప్పల వేంకటేశ్ పరామర్శ



**తలకొండపల్లి నవంబర్03 (ప్రజాజ్యోతి):** సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు ఇటీవల కన్నుమూశారు. ఈ నేపథ్యంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావును పరామర్శిస్తూ.. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. హైదరాబాద్ కోకాపేటలో క్రిన్ విల్లాలోని హరీష్ రావు వారి నివాసంలో తన్నీరు సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులతో కలిసి ఉప్పల వేంకటేశ్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు గోపాల్ నాయక్, ఓయూ జేఏసీ నాయకులు కరాటే రాజు నాయక్ తదితరులు ఉన్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్లను తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని వినతి పత్రం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా సరూర్నగర్ మండల తాసిల్దార్ కు 42 శాతం బీసీ రిజర్వేషన్లను తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని వినతి పత్రం అందజేసిన బిసి ఇంటలెక్చువల్స్ ఫోరం వ్యవస్థాపక సభ్యులు చామకూర రాజు, కె వి గౌడ్, బీసీ కులాల సమన్వయ వేదిక అధ్యక్షులు బొమ్మ రఘురామ్ నేత, కార్యదర్శి పెద్ది జగదీష్. నేత, ఎల్బీనగర్ బీసీ జేఏసీ చైర్మన్ దుస్సా యాదగిరి, వీవర్స్ డే ఫౌండర్ ఎరమాత వెంకన్న నేత, విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ చీఫ్ విశ్వనాథుల పుష్పగిరి, తెలంగాణ వనరుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు ఘోరా శ్యామ్సుందర్ గౌడ్, మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం అధ్యక్షులు జిల్లా వెంకటేష్ లతోపాటు పై సంఘాలకు సంబంధించిన కార్యవర్గ సభ్యులు ఉపేంద్ర యాదవ్, పులగం రాములు, పాల్గొన్నారు

# మాదకద్రవ్యాలకు విద్యార్థినిలు దూరంగా ఉండాలి

**- వెల్జాల్ సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ తిరుమల**



**తలకొండపల్లి నవంబర్03 (ప్రజాజ్యోతి):** విద్యార్థులు చెడు వ్యసనాల జోలికి పోకుండా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వెల్జాల్ సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ తిరుమల కోరారు. తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ బాలికల ఉన్నతపాఠశాలలో విద్యార్థినిలకు అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వెల్జాల్ సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ తిరుమల మాట్లాడుతూ.. విద్యార్థినిలు మత్తు పదార్థాలకు గురి కాకుండా ఉండాలని వాటి వల్ల కలిగే నష్టాల గురించి విద్యార్థి నిలకు వివరించామనీ తెలిపారు. మత్తుకు బానిసలు అయితే జీవితాలు అంధ కారం అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ ులు, శోభారాణి, బాలకృష్ణ, వెంకటరమణారెడ్డి, వసుంధర, పుణ్యవతి, శ్రీదేవి, ఖాజా బేగం, అంగన్వాడీ టీచర్స్, వసంత లక్ష్మి, భూషణమ్మ, నస్రీన్ బేగం తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి సొంతింటి కల సాకారం చేస్తున్నాం

**మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్**



**శామీర్ పేట్, నవంబర్ 03, (ప్రజాజ్యోతి)** పేదోడి సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ అన్నారు. మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కేశవరంలో లబ్ధిదారురాలు రాగుల అర్చన యాద గిరి కి మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్ళు పూర్తి కావడంతో సోమవారం గృహప్రవేశ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు దోసకాయల వెంకటేశం ఆధ్వర్యంలో బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలతో పేదవారి కళ్ళల్లో ఆనందం చూస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బి బ్లాక్ అధ్యక్షులు వేణు గోపాల్ రెడ్డి, జిల్లా ఆర్టీఏ మెంబర్ జైపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గోనె హన్మంత రెడ్డి, రవీందర్ రెడ్డి, గడ్డం రమేష్, కోవూరి విశ్వేష గుప్త, మాజీ సర్పంచ్ శిల్ప యాదగిరి, వీరేశం గుప్త, మాజీ సర్పంచ్ బాల నరసింహ, వెంకట్ రెడ్డి, లక్ష్మణ్, నర్సింగరావు, నరసింహులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి



**శామీర్ పేట్, నవంబర్ 03, (ప్రజాజ్యోతి)** విద్యుత్ వినియోగదారుల సమస్య లు పరిస్కరిస్తామని శామీర్ పేట్ ఏ డి అశోక్ రావు తెలిపారు. సోమవారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవం లో భాగంగా శామీర్ పేట్ ఏడి కార్యాలయం లో 15 ఫిర్యాదులు వచ్చాయని అశోక్ రావు అన్నారు. ఈ సమస్యలను పరిష్కరించడానికి పై అధికారులకు ప్రతిపాదనలు పంపిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈలు సీనియర్ లైన్మెన్లు, సబ్ ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

**- సీనియర్ అడ్వకేట్ ముక్తాల యాదయ్య గౌడ్**
**- జేఏసీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో వినతి**
**- రిజర్వేషన్లకై మరో స్వాతంత్ర పోరాటంలా ఉద్యమిస్తాం**



**యాచారం, నవంబర్ 03 (ప్రజాజ్యోతి):** : బీసీల 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై వెంటనే ఆమోదం తెలపాలని సీనియర్ అడ్వకేట్ ముక్తాల యాదయ్య గౌడ్ డిమాండ్ చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి కమిటీ పిలుపుమేరకు బిసి, ఎస్సి, ఎస్టి జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వోకి 42 శాతం రిజర్వేషన్ సాధనకు వినతిపత్రం అందజేశారు. అనంతరం జేఏసీ నేతలు మాట్లాడుతూ రిజర్వేషన్లపై ఆమోదం తెలపకపోతే స్థానిక సంస్థల ఎన్నికలు బహిష్కరించాలని పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్స్ సాధన కోసం మరో స్వాతంత్ర పోరాటంలా ఉద్యమిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష బృందాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి ప్రధానమంత్రి , రాష్ట్రపతిని కలిసి బీసీ రిజర్వేషన్ల సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. కార్యక్రమంలో అడ్వకేట్ ఆకుల బిక్షపతి, దార చెన్నయ్య, గణేష్, బుగ్గరాములు, బిక్షపతి, పాండారి, గోరటి వెంకటేష్, నక్క మహేందర్, ముచ్చర్ల యాదగిరి, శ్రీనివాస్, తెలగమల్ల ప్రవీణ్, పంది జయరాజ్, సైతాన్ బాలరాజ్, జెఏసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ బోర్డు 6వ వార్డులో రూ.12.50 లక్షల భూగర్భ డ్రైనేజీ పనుల పరిశీలన

**- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం**
**- నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్**



**కంటోన్మెంట్/సికింద్రాబాద్, నవంబర్ 3 (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని 6వ వార్డు బావన కాలనీలో బోర్డు నిధులతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులను కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "వార్డు అభివృద్ధి కోసం బోర్డు నిధులు సక్రమంగా వినియోగం కావాలి. సుమారు రూ. 12.50 లక్షల వ్యయంతో చేపట్టిన ఈ భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తయితే బావన కాలనీ ప్రజలకు పెద్ద ఉపశమనం లభిస్తుంది అని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో డ్రైనేజీ పైపులు పూర్తిగా పాడైపోవడం వల్ల ప్రతి పదిహేను రోజులకు ఒకసారి మురుగునీరు నిండిపోవడం, దుర్వాసనతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె వివరించారు. కాలనీ వాసులు ఈ సమస్యను నా దృష్టికి తీసుకురాగానే సంబంధిత అధికారులతో చర్చించి పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నాము అని తెలిపారు. ఈ పనులను వెంటనే ప్రారంభించిన కంటోన్మెంట్ బోర్డు సీఈఓ అరవింద్ ద్వివేది కి ప్రత్యేక ధన్యవాదాలు. అలాగే ఎల్లప్పుడూ కంటోన్మెంట్ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మన స్థానిక పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కి కూడా నా కృతజ్ఞతలు అని నర్మద మల్లికార్జున్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బాణాల శ్రీనివాస్ రెడ్డి, అశోక్, రాజు, చైతన్య, సుజాత, వరలక్ష్మీ, సుష్మిత మరియు ఇతరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా పగుళ్లు ఏర్పడిన గుట్ట రాళ్లు


**- ప్రజల్లో భయాందోళన**
**- ప్రత్యక్షంగా పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్**



**కంటోన్మెంట్/సికింద్రాబాద్ నంబర్ 3, (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గ మోండా డివిజన్ పరిధిలోని ఈస్ట్ మారేడ్‌పల్లి వడ్డెర బస్తి ప్రాంతంలో గల భారీ గుట్ట రాళ్ల పై పగుళ్లు ఏర్పడి, అవి ఏ క్షణమైనా కూలిపోతాయేమోనని స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఈ విషయం స్థానికులు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ కి తెలియజేయడంతో, ఆయన తక్షణమే అక్కడికి చేరుకుని ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, వడ్డెర బస్తి నివాసులతో కలిసి పరిస్థితిని ప్రత్యక్షంగా గమనించిన ఎమ్మెల్యే, అక్కడినుండే జిహెచ్ఎంసి అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, తక్షణమే యుద్ధప్రాతిపదికన గుట్ట రాళ్లను తొలగించాలని ఆదేశించారు. ప్రజల ప్రాణాలకు ఎటువంటి ప్రమాదం తలెత్తకుండా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ, "స్థానిక ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికావద్దు. తక్షణమే రాళ్ల తొలగింపు పనులు ప్రారంభమవుతాయి. ప్రజల భద్రతే మా ప్రాధాన్యం అని తెలిపారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నేతలు ధనలక్ష్మి, వెంకటస్వామి, శంకర్, ముత్యాలు, రాములు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన సీఎల్

**తలకొండపల్లి నవంబర్03 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు సిద్ధిపేట శాసన సభ్యులు హరీష్ రావు యొక్క తండ్రి సత్యనారాయణ రావు ఇటీవల మరణించారు. ఈ విషయం పట్ల తలకొండపల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ సోమవారం హరీష్ రావును కలిసి ఆయనను పరామర్శించారు. హైదరాబాదులోని కోకాపేటలో క్రిస్ విల్లాలోని హరీష్‌రావు నివాసంలో తన్నీరు సత్యనారాయణ చిత్రపటానికి బిఆర్ఎస్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తలకొండపల్లి మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్‌తో పాటు, తలకొండపల్లి మాజీ సర్పంచ్‌లు జోలం వెంకటయ్య యాదవ్, గుండ్రాతి లింగం గౌడ్, కంచె రమేష్ తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే నిరుపేదల సొంతింటి కల

- మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్
- లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగులు అందజేత
- నిరుపేదలకు అండగా నిలుస్తున్న ప్రజా ప్రభుత్వం



**యాచారం, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి):** తులే కాలన్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లబ్ధిదారులకు మంజూరైన ప్రొసీడింగులు మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నిరుపేదలందరికీ సొంతింటి కల నెరవేరుతుందని నిరుపేదలకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోందని అర్హులందరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూరుస్తుందన్నారు. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామంలో మొదటి విడతలో 37 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవ్వగా అందులో భాగంగానే మరో ముగ్గురికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని చెప్పారు. గ్రామంలో ఇంకనూ 100 నుంచి 150 ఇళ్లు అవసరం ఉన్నాయని ఎమ్మెల్యే సహకారంతో దశల వారిగా అర్హులందరికీ మంజూరు చేయించే బాధ్యతను కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందన్నారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలను అర్హులైన వారంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిరుపేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సత్తు శశాంక్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కృష్ణ, మహేందర్, పాండు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు సొంతింటి కల నేరవేరుస్తున్న ప్రజా ప్రభుత్వం

- అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడమే ప్రభుత్వ ధ్యేయం
- ఆమనగల్ మార్కెట్ డైరెక్టర్ అంజయ్య గుప్తా



**తలకొండపల్లి నవంబర్03 (ప్రజాజ్యోతి):** ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు నిరుపేదలకు వరంగా మారిందని ఆమనగల్ మార్కెట్ డైరెక్టర్ అంజయ్య గుప్తా అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లిలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మండల కేంద్రానికి చెందిన నిరుపేద పోతుగంటి రాములుకి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగింది. సోమవారం కాంగ్రెస్ నాయకులు భూమి పూజ చేసి వారికి ఇందిరమ్మ ఇంటి ప్రొసిడింగ్ పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకిసాన్ సెల్ కార్యదర్శి మోహన్ రెడ్డి, ఆమనగల్ మార్కెట్ డైరెక్టర్ అంజయ్య గుప్తా, డిసిసి ప్రధాన కార్యదర్శి రవీందర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ జర్నల్ సెక్రటరీ డిగ్రీ కృష్ణ, గ్రామ అధ్యక్షులు పెరుమల రమేష్, యువజన కాంగ్రెస్ నాయకులు జూలపల్లి శ్రీనివాస్, తలకొండపల్లి గ్రామ సీనియర్ నాయకులు మైసయ్య కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.


# చిలకలగూడలో అక్రమ నిర్మాణం అలజడి

**బస్తీ రోడ్డే మూసుకుపోయే ప్రమాదం ఉందిని ప్రజల ఆగ్రహం**

**జిహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యం పై తీవ్ర విమర్శలు**



**సికింద్రాబాద్, నవంబర్ 3 (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ చిలకలగూడలో జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న భవన నిర్మాణం బస్తీ ప్రజల్లో ఆగ్రహాన్ని రేపుతోంది. వెస్లీ చర్చి వెళ్లే రోడ్డు పై సెట్‌బ్యాక్ లేకుండా భవన నిర్మాణం చేపట్టడంతో బస్తీకి వెళ్లే చిన్న రోడ్డే పూర్తిగా మూసుకుపోయే ప్రమాదం నెలకొంది అన్నారు. బస్తీ నాయకుడు బండారి మహేందర్ ముదిరాజు మాట్లాడుతూ ఈ బిల్డింగ్ వల్ల బస్తీలోకి వెళ్లే రోడ్డే సన్నగిల్లిపోయింది తెలిపారు. జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు పర్మిషన్ ఇచ్చినప్పుడు సెట్‌బ్యాక్ తప్పనిసరిగా వదిలి నిర్మాణం చేయాలని షరతు పెట్టారు. కానీ భవన యజమాని ఆ నిబంధనలను ఉల్లంఘించి రోడ్డు మీదకే నిర్మాణం కొనసాగిస్తున్నాడు అని తెలిపారు. ఈ ఘటన పై బస్తీ ప్రజలు జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్‌కు 50 మంది కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన తర్వాత కూడా అధికారులు స్పందించకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిర్మాణాన్ని



ఆపాలని సంబంధించిన అధికారులను అడుగుతే ఎన్నికల కోడ్ ఉందని సాకు చెబుతూ అధికారులు నిద్రమత్తులో ఉన్నారని ఎద్దేవా చేశారు . ప్రజా ప్రయోజనాల కంటే కాంట్రాక్టర్ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారు అని బస్తీ మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల వాదన ప్రకారం రోడ్డుకు కనీసం రెండు ఫీట్లు సెట్‌బ్యాక్ వదిలి నిర్మాణం జరిగితే వాహనాలు, అంబులెన్స్‌లు సులభంగా రాకపోకలు సాగించవచ్చని తెలిపారు. అత్యవసర సమయంలో రాత్రివేళ అంబులెన్స్ కూడా రాలేని పరిస్థితి వస్తే బాధ్యత ఎవరిది అని ప్రశ్నించారు. స్థానికులు తక్షణమే టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకొని, అక్రమంగా కొనసాగుతున్న భవన నిర్మాణాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఈ బస్తి రోడ్డు సమస్యను జిల్లా కలెక్టర్ వరకు వెళ్లి బాధ్యుల పై చర్యలు తీసుకునేలా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# ఉత్సాహంగా కొనసాగుతున్న అయ్యప్ప స్వాములు పాదయాత్ర

- అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేసిన బండమీది నర్సింలు

**చేవెళ్ల నవంబర్ 03(ప్రజా జ్యోతి):** భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా అయ్యప్ప స్వాములు మహాపాదయాత్ర కొనసాగుతుంది. శ్రీనివాసులు గురుస్వామి ఆధ్వర్యంలో పలుగుట్ట గ్రామం ఆంజనేయస్వామి దేవాలయం నుండి శబరిమలై అయ్యప్ప సన్నిధి వరకు చేపట్టిన పాదయాత్ర సోమవారం తమిళనాడు రాష్ట్రం తిరువన్నమలై జిల్లా అరుణాచలం సమీపంకు చేరుకున్నారు. అయ్యప్ప స్వాములకు పలుగుట్ట గ్రామానికి చెందిన బండమీది నర్సింలు భిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్తీక మాసంలో పరమ శివుడికి అత్యంత ప్రీతికరమైన రోజు అని కార్తిక సోమవారం అన్నదాన కార్యక్రమం చేయడం చాలా శుభప్రదం అని కొనియాడారు. బండమీది నర్సింలుకు అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆయురారోగ్యాలు ప్రసాదించాలని సిరిసంపదలు కలగజేయాలని స్వాములు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



# మృతి చెందిన ప్రతి ఒక్క కుటుంబానికి 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

**చేవెళ్లలో జరిగిన రోడ్డు ప్రమాదం అత్యంత బాధాకరం**

**-బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్, నవంబర్ 03 (ప్రజా జ్యోతి)** మృతి చెందిన ప్రతి ఒక్క కుటుంబానికి 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద జరిగిన అత్యంత ఘోర రోడ్డు ప్రమాదం సంఘటన జరిగి 20 మంది ప్రాణాలు కోల్పోవడం చాలా బాధ కరమైన విషయం అని రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ శ్రీ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సంఘటన జరగడం చాలా దురదృష్టకరమన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతపని తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రదిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే విచారణ ప్రారంభించి బాధ్యులపై కట్టిన చర్యలు తీసుకోవాలని బీజేపీ పార్టీ తరపున డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే మృతుల కుటుంబాలకు మృతి చెందిన ప్రతి ఒక్కరికి 5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# ఎస్సీ రిజర్వేషన్ కల్పించేలా చర్యలు తీసుకోవాలి

**కలెక్టరేట్లో అధికారికి వినతి అందజేసిన గ్రామస్తులు**



**యాచారం, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి):** కురుమిద్దకు చెందిన పలువురు గ్రామస్తులు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అధికారిని కలసి వినతి అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. గ్రామం ఏర్పడి 45 ఏళ్ల అవుతున్న ఎస్సీలు సర్పంచ్ పదవికి నోచుకోలేదని చెప్పారు. రాజ్యాంగ పరమైన రిజర్వేషన్ ఫలాలు అందక ఎస్సీలంతా రాజకీయంగా, సామాజికంగా వెనకబడుతున్నారని అన్నారు. త్వరలో జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో ఎస్సి రిజర్వేషన్ కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం అన్నివర్గాలకు రిజర్వేషన్ వర్తించాల్సి ఉండగా బీసీ, ఎస్టీలకు ఒక్కోసారి మిగతా సర్పంచుల కాలం మొత్తం జనరల్ లకు అవకాశం లభించిందని చెప్పారు. ఎస్సీలకు మాత్రమే ఇప్పటివరకు సర్పంచుకు అవకాశం రాలేదన్నారు. దళితులకు సర్పంచికి రిజర్వేషన్ ఉండదా అని ఈ విషయమై ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామంలో ఎస్సీలు అధిక సంఖ్యలో వున్నప్పటికీ వార్డు మెంబర్ల వరకు సరిపెడుతున్నారని సర్పంచి రిజర్వేషన్ రాకపోవడానికి ఆంతర్యం ఏమిటి, ఎవరిదీ ఈ కుట్ర, రిజర్వేషన్ ను అడ్డుకుంటున్నది ఎవరు అన్నారు. ఎస్సీలకు లకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్స్ కల్పించాలనీ వారంతా కోరారు. వినతి అందజేసిన వారిలో మాజీ ఉపసర్పంచ్ జోసెఫ్, మడ్డి సురేష్, శివ కుమార్, హరిబాబు తదితరులు ఉన్నారు.

## మణికొండ మున్సిపాలిటీ శ్రీరామ్ నగర్ కాలనీలో ఉన్న ప్రభుత్వ భూమిని పార్కు కోసం కేటాయించాలి

**-శ్రీరామ్ నగర్ కాలనీ అసోసియేషన్ నాయకులు**

**- హైడ్రా ప్రజావాణిలో కాలనీ అసోసియేషన్ నాయకులు ప్రజావాణిలో ఫిర్యాదు**



**రాజేంద్రనగర్, నవంబర్ 03 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా మణికొండ మున్సిపాలిటీ లోని సర్వే నంబరు 75లో ప్రభుత్వ భూమి 1.23 ఎకరాల ఉంది. అందులో 1.10 ఎకరాలు ఇప్పటికీ ఖాళీగా ఉంది. ఆ స్థలాన్ని కాపాడడంతో పాటు.. పార్కుకోసం కేటాయిస్తే శ్రీరాంనగర్ నివాసితులకు ఎంతో వెసులుబాటుగా ఉంటుందని సోమవారం హైడ్రా హైడ్రా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో శ్రీరామ్ నగర్ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. గతంలో 100 ఎకరాల భూమిలో వెయ్యికి పైగా ప్లాట్లతో శ్రీరాంనగర్ కాలనీ లే ఔట్ వేశారు. ఇందులో ఎక్కడా పార్కుకోసం గజం స్థలం కూడా వదల్లేదు.. నాలా పక్కన ఉన్న 1.10 ఎకరాల భూమిని పార్కుకోసం కేటాయించాలని ఆ కాలనీ ప్రతినిధులు కోరారు.

## జిల్లా 4వ మహాసభలను విజయవంతం చేయండి

**- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కిషన్**



**యాచారం, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి):** జిల్లావ్యాప్తంగా అనేక రంగాల కార్మికుల సమస్యలపై ఇప్పటికే సిఐటియు అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తూ వారి హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కిషన్ అన్నారు. ఈనెల 10, 11న కాటేదాన్ లో జరగనున్న సిఐటియు జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ తుర్కయంజాల్ లో సోమవారం కార్మికులతో కలిసి మహాసభల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడారు. ఈ బహిరంగ సభ, మహాసభలలో సిఐటియు అఖిల భారత, రాష్ట్ర నాయకత్వం హాజరై నేటి కార్మికుల స్థితిగతులపై, పని ప్రదేశాల్లో, నివాస ప్రాంతాల్లో నిత్యం ఎదుర్కొంటున్న పరిస్థితులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై నిర్దిష్టమైన చర్చలు జరుపుతారని కార్మికుల హక్కుల పరిష్కారం కోసం మహాసభల్లో అనేక తీర్మానాలు రూపొందిస్తారని అన్నారు. జిల్లా మహాసభలలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ దే ఘన విజయం

**తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్**



**కూకట్ పల్లి, నవంబర్ 03 (ప్రజా జ్యోతి) :** జూబ్లీహిల్స్ ప్రజలంతా కాంగ్రెస్ ప్రజాపాలనను కోరుకుంటున్నారని తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరుతూ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు స్థానిక నాయకులతో కలిసి షేక్ పేట్ డివిజన్ వినాయక నగర్ లో సోమవారం ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ రెండేళ్లలోనే ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ...అన్ని వర్గాల ప్రజలకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోందని చెప్పారు. జూబ్లీహిల్స్ ప్రాంతంలో గత కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి తప్పా, బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యం అన్నారు. ఈ సారి జూబ్లీ హిల్స్ ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని, అందుకే కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించబోతున్నారని తెలిపారు.

# రోడ్డు ప్రమాదానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి :

**- బేరి రామచందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి,నవంబర్ 03 (ప్రజాజ్యోతి):** వికారాబాద్ హైదరాబాద్ మధ్యలో చేవెళ్ల రోడ్డులో ప్రమాదాలకు బాధ్యులు ఎవరో తేల్చి చెప్పాలి. పరిగి కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి భేరి రామచంద్ర యాదవ్. తాండూర్ నుంచి హైదరాబాదుకు వెళ్తున్న బస్సు చేవెళ్ల మిర్జాపూర్ ఆర్టీసీ బస్సు టిప్పర్ ఘోర రోడ్డు ప్రమాదంలో ఎంతో మంది ప్రాణాలను బలికున్నాయి.. ఈ ప్రమాదానికి బాధ్యులు ఎవరో తేల్చి చెప్పాలని పరిగి కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి భేరి రామచంద్ర యాదవ్ తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు వికారాబాద్ నుండి హైదరాబాద్ అప్పా జంక్షన్ వరకు రోడ్డు విస్తరణ కార్యక్రమం వెంటనే చేపట్టాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వాలు గత ప్రభుత్వంగానే ఈ ప్రభుత్వం గానీ ఈ రోడ్లని పట్టించుకోవడం లేదనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నో రోడ్డు ప్రమాదాలకు ఆలూరు ప్రాంతంలో జరిగి ఎంతో మంది ప్రాణాలు కోల్పోయి ఆ బాధ నుండి కోలుకోలేని స్థితిలో ఉన్నాయని అన్నారు. ఆ కుటుంబ సభ్యులు మరి సోమవారం ఈ దుర్ఘటన విషాదకరణం ఆవేదన తెలిపారు. ప్రజాప్రతినిధులు ప్రభుత్వాలు దీనికి పూర్తి బాధ్యత వహించాలని కోర్టులు చొరవ తీసుకుని వెంటనే ఈ రహదారులు విస్తరణ కార్యక్రమం చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం పరిగి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి భేరి రామచంద్ర యాదవ్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఎంతోమంది వికారాబాద్ జిల్లా నుండి ప్రాతినిత్యం వయసున్న ప్రజాప్రతినిధులు ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంతం రోడ్డు ప్రమాదాలు నివారించేలా రవాణా వ్యవస్థను మెరుగుపరచాలని బేరి రామచంద్ర యాదవ్ కోరారు.

# పాలకుల నిర్లక్ష్యం వల్లే బస్సు ప్రమాదం

**- సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

**- బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు 50 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**



**చేవెళ్ల నవంబర్ 03(ప్రజా జ్యోతి):** హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారిపై మిర్జాగూడ సమీపంలో ఆర్టీసీ బస్సు టిప్పర్ ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాద ఘటన అత్యంత బాధాకరమని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. ప్రమాద ఘటన జరిగిన వెంటనే విషయం తెలుసుకున్న సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో బస్సు ప్రమాద ఘటనలో చనిపోయిన మృతదేహాలను సందర్శించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వల్లే ఈ బస్సు ప్రమాదం జరిగిందని అన్నారు. బాధిత కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. మృతి చెందిన కుటుంబాలకు 50 లక్షల ఇవ్వాలని ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని క్షతగాత్రులకు ఐదు లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీజాపూర్ జాతీయ రహదారిపై గతంలో కూడా ఎన్నో ప్రమాదాలు చోటుచేసుకున్న ఎంతోమంది చనిపోయిన ప్రభుత్వం మంత్రులు ఎమ్మెల్యేలు అధికారులు ఎన్ని ప్రమాదాలు జరిగినా నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నారని మండిపడ్డారు. ఈ ప్రాంత మాజీ మంత్రులు ఎంపీలు నిర్లక్ష్యం కారణంగా అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు రోడ్డు విస్తరణ పనులు జరగలేదన్నారు. 2018లో గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేస్తే అంత కన్నా ముందు ఈ ప్రాంతం నుంచి మంత్రిగా బాధ్యతలు వహించిన వారి తీవ్ర నిర్లక్ష్యం వల్ల రోడ్డు విస్తరణ పనులు జరగలేదని అన్నారు. బిజెపి ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సమన్వయం చేస్తూ హైవే విస్తరణ పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మృతుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కడిగళ్ల భాస్కర్, చేవెళ్ల డివిజన్ కార్యదర్శి, అల్లి దేవేందర్, సిపిఎం రాష్ట్ర నాయకులు డిజి నరసింహారావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రామస్వామి ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రబ్లింగం ఎండి మక్బూల్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రోత్సాహం

**-శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సతీష్**

**- కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డా:అనిల్ రెడ్డి**




**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబరు 03 (ప్రజాజ్యోతి)** శ్రీ చైతన్య పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడంతోపాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిచేలా శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యం కృషి చేస్తుందని శ్రీ చైతన్య పాఠశాలల దిల్సుఖ్నగర్ జోన్ ఏజీఎం టి. సతీష్ అన్నారు. హయత్ నగర్ శ్రీ చైతన్య సాయి నగర్ బ్రాంచ్ పాఠశాలలో సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి అంజనీ దేవి ఆధ్వర్యంలో క్రీడా సమావేశ ప్రారంభోత్సవ వేడుకలు కన్నుల పండుగగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కరాటే నేషనల్ ఛాంపియన్ డాక్టర్ అనిల్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమంలో పాల్గొనగా, శ్రీ చైతన్య విద్యాసంస్థల దిల్సుక్నగర్ ఏజీఎం సతీష్ ప్రత్యేక అతిథిగా విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అనిల్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు శరీరానికి వ్యాయామంతో పాటుగా మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి అన్నారు. నేడు ఎందరో యువకులువిద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారన్నారు. అనంతరం సతీష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటుగా క్రీడల్లోనూ తమ ప్రతిభ చాటాలని అందుకు తమ ప్రోత్సాహం ఎల్లవేళలా ఉంటుందన్నారు. అనంతరం అనంతరం ఆర్ఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులలో సహకార భావాన్ని, టీం వర్క్ను పరిచయం చేయడంతో పాటు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి అన్నారు. అనంతరం పెట్ అయోధ్య మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థులలో ఆత్మవిశ్వాసం రెట్టింపు అవుతుందని గెలుపుతో పొంగిపోకుండా ఓటమితో కృంగిపోకుండా గెలుపోటములను సమానంగా తీసుకునే అలవాటు ఏర్పడుతుందన్నారు. శ్రీ చైతన్య పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంజనీ దేవి మాట్లాడుతూ క్రీడల వలన విద్యార్థులలో క్రమశిక్షణ అలవడంతో పాటు మానసిక ఒత్తిడి తగ్గి చదువుపై ఏకాగ్రత పెరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి విద్యతో పాటుగా క్రీడల్లోనూ రాణిస్తూ తమ ప్రతిభను చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రఘువంశీ, డీన్ రఘుపతి, ప్రైమరీ ఇన్చార్జ్, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్, ఏవో ప్రమోద్ కుమార్, శ్రీ చైతన్య పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ బిల్డర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులు

## జిహెచ్ఎంసి స్పష్టమైన విధానం ప్రకటించాలంటూ విజ్ఞప్తి



**సికింద్రాబాద్, నవంబర్ 3:**సికింద్రాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డిని, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి ని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ “సికింద్రాబాద్ నియోజకవర్గంలోని మేము బిల్డర్లు ప్రస్తుతం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాము. వివిధ అధికార శాఖల నుండి నిరంతర వేధింపులు, ఒత్తిడులు ఎదురవడం వల్ల మా వృత్తిని గౌరవంగా కొనసాగించడం కష్టతరమైంది. వ్యాపారం కన్నా మనుగడ కోసం పోరాడుతున్న పరిస్థితి ఏర్పడింది అని పేర్కొన్నారు. సికింద్రాబాద్‌లో దాదాపు 90 శాతం బిల్డర్లు స్థానికులే అని ఈ ప్రాంత అభివృద్ధికి తమ జీవితాలను అంకితం చేశామని తెలిపారు. కానీ ప్రస్తుతం మార్కెట్ పరిస్థితులు ప్రతికూలంగా ఉండటంతో పాటు, బ్లాక్‌మెయిలర్లు, పార్టీ నాయకుల నుండి జిహెచ్ఎంసి అధికారుల నుండి , రిజిస్ట్రేషన్, విద్యుత్ శాఖల నుండి వచ్చే ఒత్తిడుల వల్ల తమ పరిస్థితి దయనీయంగా మారిందని వివరించారు. సికింద్రాబాద్‌లో భూముల ఎక్కువ భాగం రైల్వే ఉద్యోగుల స్వంతమైనవిగా, చిన్న చిన్న ప్లాట్లుగా పంచుబడిన కారణంగా %+%ం5 భవనాల నిర్మాణం తప్ప వేరే ప్రత్యామ్నాయం లేదని, అటువంటి నిర్మాణాలకు జిహెచ్ఎంసి స్పష్టమైన, ఆచరణాత్మక విధానాన్ని రూపొందించాలని వారు డిమాండ్ చేశారు. జిహెచ్ఎంసి అవసరమైతే అదనపు రుసుములు విధించవచ్చని, లేదా నిర్దిష్ట మార్గదర్శకాలు జారీ చేయవచ్చని, కానీ అనవసర వేధింపులకు ముగింపు పలికి స్పష్టమైన పరిష్కారం ఇవ్వాలని వారు కోరారు. ఈ సందర్భంగా ప్రతినిధులు సీఎం దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్లేలా చర్యలు తీసుకోవాలని, అలాగే జిహెచ్ఎంసి , విద్యుత్ శాఖ, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులతో కూడిన సంయుక్త సమావేశాన్ని డిప్యూటీ మేయర్ నాయకత్వంలో నిర్వహించాలనీ విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి బిల్డర్స్ ప్రతినిధుల సమస్యలను ఓర్పుతో విని, సమగ్ర పరిష్కారం కోసం అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న హొటల్స్

- దోమలు ఈగలతో దర్శనమిస్తున్న తుక్కుగూడ హొటల్స్
- కస్టమర్లు ప్రశ్నిస్తే మా హొటల్ ఇలాగే ఉంటాయి తింటే తినండి లేకపోతే లేదు
- ఫుడ్ సేఫ్టీ అధికారుల నియంత్రణ లేకపోవడమే కారణమా
- పరిశుభ్రత పాటించని తుక్కుగూడ హొటల్స్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి








**మహేశ్వరం, నవంబర్ 03,(ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ పరిధిలో శ్రీశైలం జాతీయ రహదారిపై ఉన్న హొటల్స్ పరిశుభ్రత పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి సోమవారం నాడు రావిరాల గ్రామానికి చెందిన వెంకటేష్ అనే కస్టమర్ బాగా ఆకలిగా ఉండడంతో ఎదురుగా ఉన్న తాజా హొటల్ తాజాగా ఉంటుందని హొటల్ లోపలికి వెల్లి అన్నం టోకెన్ తీసుకొని వెయిట్ చేయగా హొటల్ సిబ్బంది అన్నం తీసుకొని అందించారు. తిందామనుకొని చేతులు పెట్టి చూడగా దోమలు ఈగలు కల్పించాయి వెంటనే హొటల్ లో క్యాష్ కౌంటర్ ఉన్న సిబ్బందిని ప్రశ్నించగా దురుసుగా సమాధానం ఇచ్చారు. మా హొటల్ లో ఇలాగే ఉంటుంది మీరు ఇష్టమైతే తినండి లేకపోతే లేదు అంటూ తిక్క తిక్క సమాధానం ఇచ్చారు. ఇలాగే కొనసాగితే తెలియక తిన్న కస్టమర్ల ప్రాణాలు పోతే ఎవరు బాధ్యులు అని కస్టమర్ వెంకటేశం ప్రశ్నించారు. హొటల్ సిబ్బంది సమాధానం చెప్పకపోవడంతో వెంటనే కస్టమర్ వెంకటేశం తుక్కుగూడ మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. తుక్కుగూడలో పేరుకే కార్పొరేట్ హొటల్స్ తీరా లోపలికి వెళ్లి చూస్తే ఎలాంటి శుభ్రత పాటించకుండా ఇష్టానుసారంగా నడిపిస్తున్న హొటల్స్ ఫుడ్ సేఫ్టీ అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయంగా ఉంది. ఫుడ్ సేఫ్టీ అధికారుల నియంత్రణ లేకపోవడం వల్ల హొటల్స్ క ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని కస్టమర్లు ఆరోపిస్తున్నారు. తక్షణమే తుక్కుగూడ మున్సిపల్ లో ఉన్న హొటల్స్ పై దాడులు చేసి పరిశుభ్రత పాటించని వాటిపై చర్యలు తీసుకోవాలని కస్టమర్లు కోరుతున్నారు.

# వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహొత్సవం



**జూబ్లీహిల్స్, నవంబర్ 3 (ప్రజాజ్యోతి) :** తిరుమల వైభవాన్ని ప్రతిబింబిస్తూ.. శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహొత్సవం ప్రాంక్ఫర్ట్ జర్మనీలో ఘనంగా జరిగింది. ఈ వేడుకను టిటిడి, ఏపీఎన్ఆర్‌టిఎస్ సహకారంతో శ్రీ బాలాజీ వేదిక్ సెంటర్ జర్మని నిర్వహించింది. టిటిడి వేద పండితులు వేద మంత్రాలతో శాస్త్రోక్తంగా కళ్యాణాన్ని నిర్వహించగా, వేదిక మొత్తం గోవిందా.. గోవిందా.. నినాదాలతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో సీజీఐ ప్రాంక్ఫర్ట్ కాన్సుల్ జనరల్ శుచితా కిషోర్, కోనిగ్‌స్టైన్ మేయర్ హెల్మ్ పాల్గొన్నారు. నిర్వాహకులు క్రిష్ణ జవ్వాజి, సూర్య ప్రకాష్ వెలగా ఫ్రాంక్ఫర్ట్‌లో తిరుమల వాతావరణాన్ని తీసుకురావడం మా గౌరవం అని తెలిపారు.



# వనస్థలిపురం డివిజన్ లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

### కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన స్థానిక కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 03 (ప్రజాజ్యోతి)** వనస్థలిపురం డివిజన్ పరిధిలో అభివృద్ధి లక్ష్యంగాముందుకు వెళ్లడం జరుగుతుందని వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి అన్నారు. సోమవారం అభివృద్ధి కార్యక్రమములో భాగంగా మల్లికార్జున్ నగర్ కాలనీ లో సీసీ రోడ్ శంకుస్థాపనకు ముఖ్య అతిథిగా వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి విచ్చేసి కొబ్బరికాయ కొట్టి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాగుల వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ వనస్థలిపురం డివిజన్ ను సమస్యల రహిత డివిజన్ గా తీర్చిదిద్దేందుకు తన వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానన్నారు. డివిజన్లో ఏవైనా సమస్యలు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏనుగు నర్సిరెడ్డి, ఉపాధ్యక్షులు పి వెంకట్ రెడ్డి, ఎండి యూనిస్ ,ట్రెజరర్ ఎండి షరీఫ్ ,గౌరవ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, ఎండి మహమ్మద్ ,భగవంత రెడ్డి, టి రవీందర్, యుగంధర్ రెడ్డి, ఎండి సిరాజ్ కనకాచారి ,హర్షద్ ఖాన్ ,జియ ,ముస్తఫా, మధుసూదన్ రెడ్డి, విట్టలయ్య కాలని ఇతర పెద్దలు మరియు డివిజన్లోని పలు కాలనీ అధ్యక్షులు హరిందర్ రెడ్డి , వెంకటేశ్వర్లు, ఎండి యూసఫ్ ,అజయ్ యాదవ్ ,ముకుంద రాజు, ప్రభాకర్ రెడ్డి, ఈశ్వర్, యాదగిరి చారి,నరేందర్ పాల్గొన్నారు.

# ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం కోసం ఎర్రగడ్డలో పాదయాత్ర.

### పాదయాత్రలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ ముద్దం నరసింహా యాదవ్.



**బోయిన్ పల్లి, నవంబర్ 3 (ప్రజాజ్యోతి):**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎర్రగడ్డ ఇంచార్జ్, కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచన మేరకు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని లక్ష్యంగా సోమవారం పాదయాత్ర నిర్వహించారు. ఎర్రగడ్డలోని నేతాజీ నగర్, శంకర్ లాల్ నగర్, సుల్తాన్ నగర్ పరిధిలో స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంచార్జ్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఓల్డ్ బోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పాల్గొన్నారు. 119వ డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్ , సెక్రటరీ హరినాథ్, సీనియర్ నాయకులు పాదయాత్రలో పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో చిలుకా మధుసూదన్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 03 (ప్రజాజ్యోతి)** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల బరిలో నిలిచిన కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ నిభారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సోమవారం రహమత్ నగర్ డివిజన్ పరిధిలోని బూత్ నంబర్ 160 నుండి 166 వరకు నిర్వహించిన గడప గడపకు ప్రచారంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి. అభ్యర్థి నవీన్ యాదవ్ తో కలిసి ఓటర్లని కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ శ్రీ బీర్ల ఐలయ్య,ఎమ్మెల్యే అధినారాయణ,కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి,గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,కార్పొరేటర్ సీఎన్ రెడ్డి,భవాని శంకర్ పాల్గొన్నారు.

## ప్రతి దశలోనూ మధుమేహ జాగ్రత్తే రక్షణ

### -కేర్ హాస్పిటల్స్ మధుమేహ దినోత్సవ అవగాహన కార్యక్రమాలు



**హైదరాబాద్, నవంబర్ 03 (ప్రజా జ్యోతి) :** నవంబర్ 14 ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా కేర్ హాస్పిటల్స్ ఆధ్వ ర్యంలో హైదరాబాద్ వ్యాప్తంగా నెల రోజుల పాటు డయాబెటిస్ అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజు నాయర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేర్ హాస్పిటల్స్ వాస్కులర్, ఎండోవాస్కులర్ సర్జరీ, వాస్కులర్ ఐఆర్ విభాగం క్లినికల్ డైరెక్టర్, విభాగాధిపతి డాక్టర్ పి.సి.గుప్తా తోకలసి ఆయన మాట్లాడుతూ మధుమేహాన్ని ముందుగానే గుర్తించడం, నివారించడం, తగిన సంరక్షణ తీసుకోవడం, అలాగే మధుమేహం వల్ల కలిగే సమస్యలు ముఖ్యంగా డయాబెటిక్ పాదం వంటి తీవ్రమైన పరిణామాలపై ప్రజల్లో అవగాహన పెంచడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. డయాబెటిస్ కేవలం శరీరాన్నే కాదు, మనసును కూడా ప్రభావితం చేస్తుందన్నారు. ఇది ఒక శారీరక వ్యాధి మాత్రమే కాదు, భావోద్వేగంగా, మానసికంగా కూడా పెద్ద ఒత్తిడిని కలిగిస్తుందన్నారు. డయాబెటిస్‌తో జీవిస్తున్న ప్రతి పది మందిలో ఏడుగురు ఉద్యోగ వయసులో ఉన్నవారేనని అంటే ఈ వ్యాధి పనితీరు, ఉత్పాదకత, మొత్తం ఆరోగ్యం మీద కూడా ప్రభావం చూపుతోందని అన్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజే షన్ ప్రకటించిన ప్రపంచ మధుమేహ దినోత్సవ థీమ్–2025 'జీవిత దశలలో మధుమేహం' ఈ థీమ్ ప్రతి దశలోనూ సమగ్ర సంరక్షణ, జీవితాంతం మద్దతు అవసంాన్ని గుర్తు చేస్తుందన్నారు. కేర్ హాస్పిటల్స్ ఈ దార్శనికతను అనుసరిస్తూ కమ్యూనిటీ ఆధారిత అవగాహన, నివారణ మరియు సకాలంలో జోక్యంపై దృష్టి సారిస్తోందన్నారు. ఈ కా ర్యక్రమంలో భాగంగా నివాస ప్రాంతాలు, ఐటీ పార్కులు, మాల్స్‌లలో ఉచిత డయాబెటిస్ స్క్రీనింగ్ శిబిరాలు, ఉద్యోగుల కోసం 'మీ చక్కెరను తెలుసుకోండి' కార్యాలయ అవగాహన కార్యక్రమాలు, అలాగే పిల్లల్లో ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సంించేందుకు 'ఆరోగ్యకరమైన టిఫిన్' పాఠశాల సెషన్‌లు నిర్వహించ బడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమాలు మధుమేహంపై ప్రజల్లో సమగ్ర అవగాహనను పెంపొందించి, ఆరోగ్యవంతమైన భవిష్యత్తు వైపు దారితీస్తాయన్నారు.

## నూతన గృహప్రవేశం లో పాల్గొన్న కార్పొరేటర్ ముద్దం నరసింహా యాదవ్.



**బోయిన్‌పల్లి, నవంబర్ 3 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి 119వ డివిజన్ పరిధిలోని పి.వి. ఎంక్లేవ్ సమతా నగర్‌లో బోయిన్ పల్లి నివాసి కంపల్లి రేణుక ,రాము దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్ పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, 119వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి పాల్గొని దంపతులను శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక నాయకులు, కాలనీ వాసులు, స్నేహితులు బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చేవెళ్లలో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆర్టీసీ బస్సును ఢీకొన్న టిప్పర్ లారీ
- ప్రమాద ఘటనలో స్పాట్లో చనిపోయిన 18 మంది
- బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రులు దామోదర రాజనర్సింహ, దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు
- మృతుల కుటుంబాలకు 5 లక్షలు ఎక్స్‌గ్రేషియా, క్షతగాత్రులకు 2 లక్షలు ప్రకటన
- కేంద్రప్రభుత్వం మృతులకు 2 లక్షలు క్షతగ్రాతులకు 50 వేలు ప్రకటన
- ఘటన పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన దేశప్రధాని, రాష్ట్రపతి, సీఎం














**చేవెళ్ల నవంబర్ 03(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల పరిధిలో మీర్జాగూడ గేటు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. తాండూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు (టిఎస్ 34 టిఏ 6354) 70 మంది ప్రయాణికులతో హైదరాబాదుకు వెళ్తుండగా మిర్జాగూడ గేటు సమీపంలో 60 టన్నుల లోడ్ కంకరతో టిప్పర్ లారీ (టీజీ06టి 3879) చిట్టెంపల్లి వైపు వెళుతుండగా అత్యధిక వేగంతో టిప్పర్ బస్సును ఢీకొంది. ప్రమాద ఘటనలో 18 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరికొంత మంది గాయాల పాలయ్యారు. ప్రమాదానికి కారణం టిప్పర్ డ్రైవర్ అతివేగమే కారణమని స్థానికులు తెలిపారు. బస్సును టిప్పర్ లారీ ఢీకొనగా టిప్పర్ లో ఉన్న కంకర మొత్తం బస్సులో పడి చాలామంది ప్రయాణికులు అందులో కూరుకు పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. స్థానికుల సహకారంతో కంకరలో కురుకుపోయిన మృతదేహాలను వెలికి తీశారు. క్షతగాత్రులను వివిధ ఆసుపత్రులకు తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో 14 మందిని చేవెళ్లలోని మహేందర్రెడ్డి ఆసుపత్రికి పదిమందిని వికారాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.

**మృతదేహాలను సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చిన మంత్రులు**

చేవెళ్ల బస్సు ప్రమాద ఘటనలో చనిపోయిన మృతదేహాలను క్షతగాత్రులను తెలంగాణ రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, దుద్దిల్ల శ్రీధర్ బాబు, సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం తరఫున చనిపోయిన కుటుంబాలకు 5 లక్షలు,క్షతగాత్రులను మెరుగైన వైద్యం కొరకు రెండు లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. బస్సు ప్రమాద ఘటన తీవ్ర దిగ్బందికి గురిచేసిందని వారి కుటుంబాలకు ప్రగడ సానుభూతిని తెలిపారు.

**ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పీఎం నరేంద్ర మోడీ, రాష్ట్రపతి**

చేవెళ్ల బస్సు ప్రమాద ఘటన చాలా బాధాకరమని మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. చనిపోయిన కుటుంబాలకు పీఎమ్ఓ నుంచి 2 లక్షలు, క్షతగాత్రులను 50 వేలు తక్షణ సాయం ప్రకటించారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డిని అడిగి తెలుసుకున్నారు.

**మాజీ మంత్రి, సబితా ఇంద్రారెడ్డి పట్నం మహేందర్రెడ్డి ఎమ్మెల్యే కాలే యాదయ్యకు నిరసన సెగ**

చేవెళ్ల బస్సు ప్రమాద ఘటనలో చనిపోయిన కుటుంబాలను పరామర్శించడానికి వెళ్లిన మాజీ మంత్రి సబిత ఇంద్ర రెడ్డి, ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్యకు బాధిత కుటుంబ సభ్యుల నిరసన తెలిపారు. హైవే రోడ్డు విస్తరణలో తీవ్ర నిర్లక్ష్యం చేశారని వారిపై మండిపడ్డారు. సబిత ఇంద్రారెడ్డి పట్నం మహేందర్ రెడ్డి మంత్రులుగా పనిచేసిన కూడా రోడ్డు విస్తరణ గురించి ఆలోచించలేదని మండిపడ్డరు.

**బాధిత కుటుంబాలను తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి,** వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం బిఆర్ఎస్ నాయకుడు పట్లోళ్ల కార్తిక్ రెడ్డి, బాధిత కుటుంబాలను పరామర్శించారు.

బస్సు ప్రమాద ఘటనలో
చనిపోయిన వారి వివరాలు

1. పానుగుల కల్పన(45) బోరబండ, హైదరాబాద్2. తారాబాయి(45) శ్రీరామ్ నగర్ తండా, వికారాబాద్(గృహిణి)3. గుర్రాల అఖిల(22), లక్ష్మీనగర్ పూర్, యాలాల, తాండూరు 4. నాగమణి (55) గుల్బార్గా, కర్ణాటక5. గోగుల గుణమ్మ(60) బోరబండ, హైదరాబాద్6. మాగళ్ల హన్మంతు(44), నిటూర్, దౌల్తాబాద్ మండలం7. ఎండీ ఖలీద్(43), ఇంద్రా నగర్ కాలనీ తాండూర్8. థబుస్సం జహాన్ (38), తాండూరు9. దస్తగిరి బాబా(37), ఆర్టీసీ డ్రైవర్(బ్యాడ్జ్ నెం. 6006), మంతటి, బషీరాబాద్10. కిష్టాపూర్ వెంకటమ్మ(21), వాల్మీకి నగర్, తాండూరు11. లక్ష్మీ(40), హాజీపూర్, యాలాల మండలం12. కుడుగుంట బందప్ప(42), హాజీపూర్, యాలాల మండలం13. సెలెహ(20), ఇంద్రా నగర్ తాండూరు14. జహీరా ఫాతిమా(40 రోజుల బేబి)(సీలెహ కూతురు)16. ముస్కాన్ బేగం(21), గౌతాపూర్, తాండూరు17. ఆకాశ్ దన్యకా, మహారాష్ట్ర, టిప్పర్ డ్రైవర్18. సాయి ప్రియ(18) స్టూడెంట్, తాండూరు19. తనూష(20)స్టూడెంట్, తాండూరు19. ఈడిగ నందిని(22)స్టూడెంట్, తాండూరు.

# పరిశుభ్రత పాటించని హెూటల్స్‌పై కఠిన చర్యలు తీసుకుంటాం

**పరిశుభ్రత పాటించని తాజా పిస్తాహౌస్ హెూటల్స్‌పై జరిమానా**
**తుక్కుగూడలో ఉన్న తాజా పిస్తాహౌస్ హెూటల్స్‌ను తనిఖీ చేసిన తుక్కుగూడ మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి**








**మహేశ్వరం, నవంబర్, 03, (ప్రజా జ్యోతి)** పరిశుభ్రత పాటించని హెూటల్స్ పై కఠిన చర్యలు తీసుకుంటాం అని తుక్కుగూడ మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి అన్నారు. తుక్కుగూడ లో ఉన్న తాజా పిస్తా హౌస్ హెూటల్స్ పై వచ్చిన ఫిర్యాదు పై స్పందించిన మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి శ్రీశైలం హైవే పై నిర్వహిస్తున్న హెూటల్స్ ను ఆకస్మిక తనఖీ చేశారు. తనిఖీ లో హెూటల్స్ లోని కిచెన్, ఆహార్ పదార్థాలను తనిఖి చేశారు. ఫ్రిజ్ లలో నిల్వ ఉంచి , పరిశుభ్రత పాటించకుండా , సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడుతున్నందుకు తాజా హెూటల్ కు రూపాయలు 10,000 రూపాయలు జరిమాన, పిస్త హౌస్ కు రూపాయలు 10,000 రూపాయలు జరిమాన విధించారు. తనిఖి లో ఆహార పదార్థాలపై ఈగలు, కీటాకాలు వాలకుండా తగు జాగ్రత్తలు తీసుకోని ఆహార పదార్థాలు తాజాగా, నాణ్యతతో కూడినవి వినియోగదారులకు అందించాలని సూచించారు. తుక్కుగూడ పురపాలక సంఘం పరిధిలో గల ప్రతి హెూటల్ యజమానులు తమ హెూటల్ ఆవరణలో శుభ్రత%శీ%గా ఉంచుకోవాలని, హెూటల్స్ నుండి వచ్చే వ్యర్థాలను పురపాలక సంఘం ఆటోలకు అందించాలని తెలిపారు. సింగిల్ ఉపయోగించే ప్లాస్టిక్ వాడినచో జరిమినా విధించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. పురపాలక చట్టం 2019 ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ అసిస్టెంట్ మల్లేష్ , ఇన్విరాన్మెంటల్ ఇంజనీర్ ప్రశాంత్, వార్డు అధికారులు, సానిటేషన్ జవాన్ నాగేష్, బిల్ కలెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయం

**కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి**
**గత బిఆర్ఎస్ పార్టీ జూబ్లీహిల్స్ లో ఎలాంటి అభివృద్ధి చేయలేదు**
**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ముమ్మర ప్రచారం చేసిన**
**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సుగుణ రెడ్డి**







**మహేశ్వరం, నవంబర్ 03, (ప్రజా జ్యోతి)** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయం అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సుగుణ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం జూబ్లీహిల్స్ లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. జూబ్లీహిల్స్ లో సోమవారం నాడు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సుగుణ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమం అభివృద్ధి సాధ్యమవుతుందని సుగుణ రెడ్డి అన్నారు. గతంలో గతంలో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి చేయకపోవడం వల్లే ఇక్కడి టిఆర్ఎస్ పార్టీని నమ్మడం లేదని ఆమె అన్నారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపిస్తే జూబ్లీహిల్స్ లో సమస్యలు అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ చేస్తుందని ఆమె అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంగళం ఇండస్ట్రీయల్ ఫైనాన్స్ లిమిటెడ్ హక్కుల ఇష్యూ గడువు పొడిగింపు

**సోమాజిగూడ, నవంబర్ 3 (ప్రజాజ్యోతి)** : ప్రముఖ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ మంగళం ఇండస్ట్రియల్ ఫైనాన్స్ లిమి-టె-డ్ తన హక్కుల ఇష్యూ గడువును పొడిగించినట్లు- కంపెనీ ప్రతినిధులు ప్రకటించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతి నిధులు మాట్లాడుతూ .. దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వెహికల్ ఫ్లీట్ ఆపరేటర్లకు సరసమైన నిబంధనలతో, సౌకర్యవంతమైన రీపేమెంట్ ఆప్షన్లతో ఫైనాన్సింగ్ సొల్యూషన్స్ అందించనున్నామన్నారు. ఇది గ్రీన్ మొబిలిటీని మరింత అందుబాటులోకి తెస్తుందని తెలిపారు.

## రహమత్ నగర్‌లో జోరుగా ఎన్నికల ప్రచారం.



**బోయిన్ పల్లి, నవంబర్ 03. (ప్రజా జ్యోతి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం వేడెక్కుతోంది. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ ఆదేశాల మేరకు, సోమవారం సాయంత్రం నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో రహమత్ నగర్ మున్సిపల్ డివిజన్‌లో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యుడు పాండు యాదవ్, 7వ వార్డ్ మాజీ సభ్యుడు ప్యారా సాని శ్యామ్ కుమార్ పాల్గొని ప్రజలతో భేటీ అయ్యారు. ప్రచారంలో భాగంగా నాయకులు ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ ని భారీ మెజారిటీతో గెలిపించి జూబ్లీహిల్స్ అభివృద్ధికి తోడ్పడాలి అని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో వార్డ్-7 బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు యశ్వంత్ కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ రాజా రెడ్డి, బీసీ విభాగం ఉపాధ్యక్షుడు ఉమేష్, వినోద్ కుమార్, వార్డ్-7 మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు అనురాధ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పద్మావతి, తదితరలు పాల్గొన్నారు.

## ఈ నెల 15న ప్రత్యేక లోక్ అదాలత్‌ను కక్షిదారులు వినియోగించుకోవాలి

**- జిల్లాలోని అన్ని కోర్టు ప్రాంగణాలలో ప్రత్యేక లోక్ అదాలత్**
**- లోక్ అదాలత్ లో పరిష్కారమైన కేసు ఉన్నత న్యాయస్థానాల తీర్పుతో సమానం**
**- వికారాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సున్నం శ్రీనివాసరెడ్డి**



**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 03(ప్రజా జ్యోతి):** ఈ నెల 15వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టులలో నిర్వహించే ప్రత్యేక లోక్ అదాలత్ లో రాజీ పడడానికి అవకాశం ఉన్న కేసులన్నీ పరిష్కరించడం జరుగుత ందని కక్షిదారులు సద్వినియోగం చేసు కోవాలని వికారాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా కోర్టు హాలులో విలేకరుల సమావేశం నిర్వహించి ప్రత్యేక లోక్ అదాలత్ ను జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. రాజికి అవకాశం ఉన్న, సివిల్, చెక్ బౌన్స్, ఆస్తి తగాదాలు, భరణం, వెహికల్స్ తదితర కేసులను జిల్లా న్యా య సేవా సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణాలలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ విధంగా పరిష్కారమైన కేసులను పై కోర్టులకు అప్పీలు కు వెళ్లే అవకాశం ఉండదని అత్యు న్నత న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులతో సమానం అని తెలిపారు. ఈ కేసులలో ఇరువ ర్గాలు విజయం సాధించిన వారవుతారని వారంతట వారే కేసులు పరిష్కారం చేసు కో డంతో ఖర్చులు తగ్గుతాయని అన్నారు. అదేవిధంగా ప్రతిరోజు మీడియేషన్ సెంటర్ ద్వా రా రాజీ పడే కేసులు చట్ట పరిధిలో కోర్టుకు సమర్పించడంతో పరిష్కరించడం జర ుగుతుందని తెలిపారు. అదేవిధంగా పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి తొందరగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. జిల్లాలోని పరిగి, కొడంగల్ , తాండూర్ కోర్టు ప్రాంగణాలలో లోక్ అదాలత్ ఉంటుందని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో వికారాబాద్ సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవ సంస్థ ఇంచార్జ్ వెంకటేశ్వర్లు ఉన్నారు.

# తాండూరులో తీవ్ర విషాదం

**బస్సుప్రమాదంలో 13 మంది మృతి**

**ఒకే కుటుంబంలో ముగ్గురు అక్కచెల్లెళ్ళ మృతి**

**-బస్ స్టేషన్ కు చేరుకున్న బాధిత కుటుంబాలు**





**తాండూరు నవంబర్ 3 ప్రజా జ్యోతి:-** హైదరాబాద్ రోడ్డు మార్గంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తాండూరు ప్రాంతానికి చెందిన 13 మంది మృతి చెందిన ఘటన సోమవారం రోజు చోటుచేసు కుంది. స్థానికులు ప్రయా ణికులు తెలిపిన వివరణ ప్రకారం రంగారెడ్డి జిల్లా చేవేళ్ళ సమీపంలోని మీర్జాగూడ వద్ద జరిగిన ప్రమాదంలో తాండూరు నుండి హైదరాబాద్ కు 72 మంది ప్రయాణికులతో వెళు తున్న ఆర్టీసీ బస్సు(టీజీ 34 టీఏ 6354) బస్సును వికారా బాద్ వైపు వేఘంగా వస్తున్న టిప్పర్ (లారీ) బలంగా ఢీ కొంది. ఆ రోడ్డు ప్రమాదంలో వికారాబాద్ జిల్లా తాండూరు ప్రాంతానికి చెందిన 13 మంది దుర్మరణం చెందారు. తాండూ రు పట్టణంలోని వడ్డెర గల్లిలో నివాసం ఉంటున్న ఎల్లయ్య గౌడ్ ముగ్గురు కూతుళ్లు (అక్కా చెల్లెళ్లు) ప్రాణాలు విడిచారు. యాలాల మండలం పేర్కొంపల్లికి చెందిన ఎల్లయ్య గౌడ్ చాలా ఏళ్ల క్రితం తాండూరు పట్టణానికి వలస వచ్చి ఇక్కడే స్థిరపడిపో యారు. ఎల్లయ్య కు నలుగురు కూతుళ్లు. ఒక కుమారుడు ఉన్నారు. ఇటీవలే ఎల్లయ్య పెద్ద కూతురు అనూష వివాహము ఘనంగా నిర్వహించారు. ఇందులో రెండో కూతురు తనూష ఏంబీఏ చదువుతూ ఉద్యోగం చేస్తుంది. మూడో కూతురు సాయిప్రియ హైదరాబాద్ లోని కోటి ఉమెన్స్ కళాశాలలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతోంది. నాలుగో కూతురు నందిని అదే కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నట్లు సమాచారం ఉంది. తాండూరు పట్టణానికి చెందిన ఖాలిద్ కూతురు సలేహాతో పాటు రెండు నెలల పసి పాపతో వెళ్లారు. ఈ ప్రమా దంలో తండ్రి ఖాలీద్, కూతురు, పసి పాప కూడా మృతి చెందడంతో కుటుం బంలో తీవ్ర విషాదం నెలకొంది. అలాగే తాండూరు పట్టణం విశ్వంబర కాలనీకి చెందిన అబ్దుల్ మాజిద్ భార్య తబస్సుమ్ భేగం(35) మృతి చెందగా భర్త, పిల్లలు సురక్షి తంగా బయటపడ్డారు. కర్ణాటక రాష్ట్రం ముదేల్లి సమీపంలోని బానూరు ప్రాంతానికి చెందిన నాగమ ణి(45) ఈ ప్రమాదంలో ప్రాణాలు విడిచారు. బషీరా బాద్ మండలం మంతట్టి గ్రామానికి చెందిన దస్తగిరి బాబా(45) అనే బస్సు డ్రైవర్ అక్కడి కక్కడే మృతి చెందినట్లు చెప్పారు. ఈ ప్రమాదంలో స్వల్పగాలతో బయటపడిన తాండూరు మండలం వీరా రెడ్డి పల్లి గ్రామానికి చెందిన జగదీష్ చేవెళ్ల సమీపంలోని మహేందర్ రెడ్డి జనరల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు.

# ప్రజావాణి కి 86 ఫిర్యాదులు

**- ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి**

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్03(ప్రజా జ్యోతి):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 86 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్, డి ఆర్ ఓ మంగ్లీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. పెన్షన్, వ్యవసాయం, గృహనిర్మాణ శాఖ, భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులు వచ్చాయని, అట్టి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచ కుండా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి

**-నెంబర్ ప్లేట్లు లేకుంటే బండ్లు సీజ్**

**-బషీరాబాద్ ఎస్ఐ నుమాన్ అలీ**



**బషీరాబాద్ నవంబర్03ప్రజా జ్యోతి** వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి నెంబర్ ప్లేట్ లేకుంటే బండ్లు సీజ్ చేస్తామని బషీరాబాద్ ఎస్ఐ నుమాన్ అలీ అన్నారు బషీరాబాద్ మండల కేంద్రంలో సోమవారం నాడు బషీరాబాద్ ఎస్ఐ నుమాన్ అలీ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ లో భాగంగా బషీరాబాద్ మండల కేంద్రంలో వాహనాలు తనిఖీ చేశారు. వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంలో ఎస్ఐ నుమాన్ అల్లి మాట్లాడుతూ వాహనాల యాజమానులు లైసెన్స్. ఇన్సూరెన్స్ లేకుండా వాహనాలు నడపొద్దు ఆటోలు జీపులు ఇతర వాహనాలు నడిపే వ్యక్తికి కచ్చితంగా లైసెన్స్ ఉండాలని ఎస్ఐ సూచించారు. 12 ఆటోలు, 1 బైక్. పోలీస్ స్టేషన్ కు తీసుకోరావడం జరిగింది. ఆటో డ్రైవర్లు, యజమాన్యుల లైసెన్స్. వాహనాలకు ఇన్సూరెన్స్ తప్పనిసరి లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మైనర్లకు వెహికల్స్ ఇవ్వద్దు వాహనాలకు నల్ల స్టిక్కర్లు అతికించోదని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ అన్నారు.

# బస్సుప్రమాద బాధితులను పరామర్శించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ ప్రతినిధి నవంబర్ 03(ప్రజా జ్యోతి):** మీర్జాగూడ బస్సు ప్రమాదంలో గాయపడి వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న ప్రయాణికులను వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్ పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. బస్సు ప్రమాద తీవ్రత ఎప్పటికప్పుడు అధికారులను అడిగి తెలుసుకుంటున్న సి ఎస్ సహాయక చర్యలు ముమ్మరం చేయాలని కలెక్టర్లను ఆదేశించడంతో జిల్లా కలెక్టర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించి క్షతగాత్రులను పరామర్శించారు.

# సెంట్రింగ్ వర్క్ శిక్షణ పొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్స్ అందించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 03(ప్రజా జ్యోతి):** జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సెర్ప్ వికారాబాద్ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యుల కుటుంబ సభ్యులకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ద్వారా 27.10.2025 నుండి 01.11.2025 వరకు 6రోజులు సెంట్రింగ్ వర్క్ పై శిక్షణ తీసుకున్న అభ్యర్థులకు సోమవారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చేతుల మీదుగా సర్టిఫికెట్స్ అందజేశారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందుబాటులో ఉంటూ ఇందిరమ్మ గృహాల నిర్మాణంలో చురుకుగా పాల్గొని పేద మహిళలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో తగిన సహాయ సహకారం అందించాలని డిఆర్డిఓ శ్రీనివాస్ వివరించడం జరిగింది. సెంట్రింగ్ శిక్షణ పొందిన అభ్యర్థులకు లోన్ మంజూరు గురించి ఎల్ డి ఎం యాదగిరి బ్యాంకు ద్వారా చేయవలసిన పనుల గురించి తెలియజేయడం జరిగింది, అదేవిధంగా హౌసింగ్ డిపార్ట్మెంట్ ద్వారా జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కార్యక్రమంలో ఈ సెంట్రింగ్ శిక్షణ పొందిన అభ్యర్థులకు లబ్ధిదారులతో అనుసంధానం చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హౌసింగ్ పీడీ దశరథ్ వివరించారు. పీఎంఈజీపి ద్వారా బ్యాంకు రుణం పొంది సబ్సిడీ పొందేలా తగిన తోడ్పాటు అందిస్తామని డి ఐ సి జి ఎం మహేశ్వర్ వివరించారు. ఉద్యామ్ ఆధార్ రిజిస్ట్రేషన్ వెంటనే పూర్తి చేయాలని పాన్ కార్డు ఆధార్ కార్డు, ఆధార్, మొబైల్ నెంబర్, బ్యాంక్ అకౌంట్లకు లింకు చేయాలని తెలపడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ హైదరాబాద్లో ఆరు రోజులు పూర్తి చేసుకొని కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు పొండినందుకు దన్యవాదములు తెలుపుతూ అభ్యర్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో డిపిఎం. నాన్ ఫార్మ్ కొమరయ్య, అన్ని డివిజన్ ల హౌసింగ్ డిఇలు, ఎపిఎమ్ కిష్టప్ప, సిసి రాములు పాల్గొన్నారు.

# మనుషుల ప్రాణాల కంటే చెట్ల ప్రాణాలు ముఖ్యమా

**- ఎన్జిటి కేసు విస్తరణ పనులు నిలిచిపోవడం బాధాకరం**

**- బస్సుప్రమాదంతో ఆర్తనాదాలతో నిండిన ఆసుపత్రి దృశ్యాలు కన్నీరు తెప్పిస్తున్నాయి**

**- మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్**

**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 03(ప్రజా జ్యోతి):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జగూడ వద్ద ఆర్టీసీ బస్సు టిప్పర్ ఢీకొన్న రోడ్డు ప్రమాద ఘటన బాధితులను చేవెళ్ల ఆసుపత్రికి చేరుకొని... మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డితో కలిసి మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, జి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి, రోహిత్ రెడ్డిలతో బస్సు ప్రమాద బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మాట్లాడుతూ... ఆర్తనాదాలతో నిండిపోయిన ఆసుపత్రి దృశ్యాలు కన్నీరు తెప్పిస్తున్నాయని అన్నారు. పసిబిడ్డతో సహా ఉద్యోగులు, విద్యార్థులు, ప్రయాణికులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరంగా ఉందన్నారు. ఇది అభ్యర్థన అనుకున్న లేదా హెచ్చరిక అనుకున్న సరే.. ప్రజల తరఫున నేను మిమ్మల్ని కోరేది ఒకటే.. దయచేసి ఇకపై కేసులు వేయకండి ఇప్పటికే ఎంత మంది ప్రాణాలు కోల్పోయా రని అన్నారు. మనుషుల ప్రాణాల కంటే ఏది ముఖ్యం కాదు. అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ వరకు రోడ్డు విస్తరణ పనులు వెంటనే ప్రారంభించాలని అన్నారు. తరచూ ప్రవాదాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి వేగని యంత్రణ మరియు రోడ్డు ప్రమాద హెచ్చరికల సూచికలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. రోడ్డు మలుపులలో కానీ, పక్కకు గాని ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చివేయడం మరమ్మత్తులు చేయడం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఈడబ్ల్యుఐడీసీ మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్, బిసి కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్ పటేల్, మాజీ జడ్ పి వైస్ చైర్మన్ విజయ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

